




RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 328 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం 06 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-


# ఆస్తుల వాటా కోసమే
# చెల్లిని తరిమేశారు

## - కేటీఆర్‌పై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- కొండా సురేఖ రాఖీ కడితే గౌరవించాను, అదే నా సంస్కారం అంటూ వ్యాఖ్య
- సొంత చెల్లి రాఖీ కట్టకుండా కేటీఆర్ అమెరికాకు పారిపో యారని విమర్శ
- ఆస్తుల్లో వాటా అడుగుతుందని చెల్లిని తరిమేశారని సంచలన వ్యాఖ్యలు

**నేటి శుభోదయ, నకిరేకల్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ, మాజీ మంత్రి కొండా సురేఖతో రాఖీ కట్టించుకోవడంపై స్పందించారు. తనకు సంస్కారం ఉందని, అందుకే ఆమెను గౌరవించి రాఖీ కట్టించుకున్నానని తెలిపారు. కానీ, కేటీఆర్ మాత్రం సొంత చెల్లితో రాఖీ కట్టించుకోకుండా అమెరికాకు పారిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ విమర్శలను తనదైన శైలిలో తిప్పికొట్టారు. కేటీఆర్‌ను దుర్మార్గుడిగా అభివర్ణిస్తూ, లక్షల కోట్లు దోచుకుని, ఆస్తిలో వాటా అడుగు–తుందనే భయంతోనే సొంత చెల్లిని ఇంటి నుంచి....

▸▸2



# కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

## - కారును ఢీకొట్టిన లారీ



**నేటి శుభోదయ, కరీంనగర్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తృటిలో రోడ్డు ప్రమాదం నుంచి బయట పడ్డారు. కరీంనగర్‌కు వెళుతుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, కేటీఆర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి, యువజన సదస్సులో పాల్గొనేందుకు కేటీఆర్ శనివారం బయలుదేరారు. మార్గమధ్యలో అలుగునూరు వద్ద ఆగగా, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని ప్రయాణం తిరిగి ప్రారంభమైన వెంటనే, కారుకు సమాంతరంగా వెళుతున్న ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగంలోని డోర్ తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో కేటీఆర్ కారులోనే ఉన్నప్పటికీ, ఆయన సురక్షితంగా బయటపడటంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. కేటీఆర్ ప్రయాణాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద ఆయన కాన్వాయ్‌లోని రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గాయాలయ్యాయి.

## గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

- బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం



- మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్
- మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య
- విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

2

## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. లష్కరే కమాండర్ హతం



- బుద్గాం జిల్లా యూస్‌మార్గ్‌లో ఎన్‌కౌంటర్
- పాకిస్థాన్‌కు చెందిన లష్కరే కమాండర్ యాసిర్ హతం
- నిఘా సమాచారంతో జాయింట్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు
- కొంతకాలంగా యాసిర్ కదలికలపై భద్రతా సంస్థల నిఘా

2



## విద్యాశాఖలో కీలక మార్పులు..

టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

▸▸2

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి : కేటీఆర్



▸▸2

## రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. ప్రజలకు మరో న్యాయమా? - రఘునందన్ రావు



- సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ బాధితుల సమావేశం
- 12 ఏళ్ల కిందటి కాలనీని 22ఏలో చేర్చారన్న రఘునందన్ రావు
- ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్

▸▸2

# మిస్ వరల్డ్ 2026..
## విజేతగా డొమినికన్ అమ్మాయి జోహెర్రీ మోలా డొమింగ్వెజ్



- మిస్ వరల్డ్ 2026 కిరీటం డొమినికన్ రిపబ్లిక్ సుందరి జోహెర్రీ డొమింగ్వెజ్ కైవసం
- వియత్నాంలో జరిగిన 73వ ప్రపంచ సుందరి పోటీలు
- భారత్ అందాలభామ నికితా పోర్వాల్‌కు టాప్ 20లో చోటు దక్కని వైనం
- టాప్ 40లో స్థానం సంపాదించి సరిపెట్టుకున్న నికిత
- మలేసియా, స్పెయిన్ సుందరీలకు రన్నరప్ స్థానాలు

**నేటి శుభోదయ, వియత్నాం :** వియత్నాం వేదికగా అట్టహాసంగా జరిగిన 73వ మిస్ వరల్డ్ 2026 పోటీలు ముగిశాయి. ఈ ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహెర్రీ మోలా డొమింగ్వెజ్ గెలుచుకుంది. స్పెయిన్‌కు చెందిన ఎలిసబెత్ రెయిన్స్ మొదటి రన్నరప్‌గా, మలేసియాకు చెందిన తానూసియా చెట్టి రెండో రన్నరప్‌గా నిలిచారు. గత ఏడాది విజేత, థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాతా చువాంగ్‌శ్రీ.. కొత్త ప్రపంచ సుందరికి కిరీటాన్ని అలంకరించింది. కొత్త ప్రపంచ సుందరి జోహెర్రీ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు, సామాజిక కార్యకర్త. 'వాయిసెస్ ఆఫ్ టుమారో' అనే సంస్థ ద్వారా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నారు. ఆమె కమ్యూనిటీ సేవ, విద్యారంగంలో ..

▸▸2

# సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు? - హరీశ్ రావు

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటు-న్నారంటూ హరీశ్ విమర్శ
- ప్రభుత్వం కుంభకోణాల-మయం అయిందని ఆరోపణ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని ....

2

# కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్..?
## : పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం

- కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు స్పందన లేదన్న వార్తల్లో నిజం లేదన్న కేంద్రం
- ఆరోపణలను ఖండించిన కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ
- ఇప్పటికే టీఎఫ్ఎల్, ఎన్‌టీపీసీల నుంచి దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యం



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశంలో కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి ఆదరణ కరవైందంటూ వస్తున్న కథనాలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రూ. 37,500 కోట్ల ప్రోత్సాహకాలతో కూడిన ఈ పథకానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్న ప్రచారాన్ని కేంద్రం తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఇటువంటి అసత్య ప్రచారాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేవని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది....

2

# ఆస్తుల వాటా కోసమే
# చెల్లిని తరిమేశారు

మొదటిపేజీ తరువాయి.. వెళ్లగొట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు. సొంత చెల్లికే అన్నం పెట్టని వారు సామాన్య ప్రజలకు ఏం సేవ చేస్తారని ఆయన నిలదీశారు. కేవలం ఇంగ్లీష్ మాట్లాడినంత మాత్రాన కేటీఆర్ మేధావి కాలేరని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఎవరి చదువు ఎంతో తేల్చుకుందామని సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా రేవంత్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ భయంతోనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ప్రతిపక్ష నేతగా ఎన్నికైనప్పటికీ ఇప్పటివరకు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదని ఎద్దేవా చేశారు.

# మిస్ వరల్డ్ 2026..
### విజేతగా డొమినికన్ అమ్మాయి జోహెర్లీ మోలా డొమింగ్వెజ్




మొదటిపేజీ తరువాయి.. చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ కిరీటం దక్కిందని పలువురు ప్రశంసిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ పోటీలకు టాంజానియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది చివర్లో ప్యూర్టోరికోలో జరిగే మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున కాజియా లిజ్ మేజో పాల్గొననున్నారు. ఈ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వాల్ టాప్ 40 వరకు చేరుకుంది. అయితే, ఆ తర్వాతి రౌండ్‌లో టాప్ 20లో ఆమెకు చోటు దక్కకపోవడంతో భారత అభిమానులకు నిరాశ ఎదురైంది. అయినప్పటికీ, వరుసగా ఐదోసారి మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ స్థానం దక్కించుకునే పరంపరను నికితా కొనసాగించిందని, దేశానికి గర్వకారణంగా నిలిచారని మిస్ ఇండియా ఆర్గనైజేషన్ ఓ ప్రకటనలో అభినందించింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నికితా పోర్వాల్.. గతంలో టీవీ యాంకర్‌గా పనిచేశారు. నటిగా కూడా రాణిస్తున్న ఆమె, 'చంబల్ పార్' అనే బ్రిజ్ భాషా చిత్రంలో నటించారు. ఫైనల్‌లో ఆమె ధరించిన ప్రత్యేకమైన గౌను అందరినీ ఆకట్టుకుంది.

# రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. ప్రజలకు మరో న్యాయమా?
### - రఘునందన్ రావు

మొదటిపేజీ తరువాయి.. రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ భూముల సమస్యపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో 55 ఎకరాల్లో 1,500 ఇళ్ల నిర్మాణం జరిగి 12 ఏళ్లు గడుస్తోందని... ఇప్పుడు ఉన్నట్టుండి ఆ ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బాధితుల పక్షాన పోరాడతానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసాన్ని ఏ దరఖాస్తు ఆధారంగా 22ఏ జాబితా నుంచి తొలగించారో, అదే నిబంధనలను సామాన్య ప్రజల ఆస్తులకు కూడా వర్తింపజేసి వెంటనే తొలగించాలని ఎంపీ రఘునందన్ రావు సూటిగా నిలదీశారు. కేవలం సాంకేతిక తప్పు జరిగిందని రెవెన్యూ మంత్రి క్షమాపణలు చెబితే సరిపోదని, తక్షణమే ఆ తప్పును సరిదిద్ది ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ 22ఏ జాబితా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు? - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి.. సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చి చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం
### - బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

మొదటిపేజీ తరువాయి.. ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్ర నేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. లష్కరే కమాండర్ హతం

మొదటిపేజీ తరువాయి.. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం మధ్య కశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ) కమాండర్ యాసిర్ హతమయ్యాడు. యూస్‌మార్గ్ అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. యూస్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదుల సంచారంపై నిఘా వర్గాల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో స్పెషల్ ఫోర్సెస్, 53 రాష్ట్రీయ రైఫిల్స్ దళాలు సంయుక్తంగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ ప్రారంభించాయి. భద్రతా బలగాల రాకను గమనించిన ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ కాల్పుల్లో యాసిర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. యాసిర్ గతంలో లష్కరే తోయిబాలోని సులేమాన్ మూసా గ్రూప్‌లో సభ్యుడిగా ఉండేవాడని, అయితే సుమారు ఏడాది క్రితం ఆ విభాగం నుంచి విడిపోయి సొంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. గత కొంతకాలంగా యూస్‌మార్గ్ పరిసర ప్రాంతాల్లో అతడి కదలికలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. యాసిర్ మృతి నేపథ్యంలో అతడి నెట్‌వర్క్, లష్కరే సభ్యులతో ఉన్న సంబంధాలు, అలాగే ఇటీవల జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడుల్లో అతడి ప్రమేయంపై దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. కాగా, 2025 పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారి అయిన సులేమాన్ మూసాను గతంలోనే భద్రతా బలగాలు హతమార్చిన సంగతి తెలిసిందే. కశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనకు చేపట్టిన ఆపరేషన్లలో యాసిర్ ఎన్‌కౌంటర్ కీలక విజయమని అధికారులు పేర్కొన్నారు.

# విద్యాశాఖలో కీలక మార్పులు.. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

మొదటిపేజీ తరువాయి.. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్..?
### : పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి.. ఇప్పటికే ఈ పథకం కింద తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్), ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు అందినట్లు వెల్లడించింది. ఈ పథకానికి సంబంధించిన తొలి విడత దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 7తో ముగియనుందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు 25 ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని, తద్వారా సుమారు రూ. 2.5 లక్షల కోట్ల నుంచి రూ. 3 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి పైగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మే నెలలో ఈ ప్రతిష్ఠాత్మక పథకానికి




ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్
- ఆలయ నిర్వాహకులు రమావత్ లలిత,రమావత్ కృష్ణ బావోజి





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
యాచారం మండల మాల్ సమీపంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు రమావత్ లలిత కృష్ణ బావోజిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా వంశపార్యపర్యంగా నిర్వహిస్తున్న తమ తండ్రి రమావత్ లక్ష్మణ్ బావోజి వంశస్థులుగా దాదాపుగా ఆరు దశాబ్దాలుగా వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు, రథోత్సవ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. శ్రీకృష్ణుని జన్మదిన వేడుకల్లో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉట్లు కొట్టే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్, అలాగే మాజీ సర్పంచ్ బెల్లి జంగయ్య పాల్గొని ఆనంద ఉత్సవాలతో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేణుగోపాల స్వామి ఆలయం గిరిజన సాంప్రదాయాలతో ఆచారాలతో కట్టుదిట్టమైన,పద్ధతులలో గిరిజనులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి ,వేణుగోపాల స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటారు. ఉట్లు కొట్టే యాదవ వంశస్తులైన చెల్లి ముత్యాలు,చెల్లి సోమయ్య, బెల్లి చంద్రయ్య ఆలయ ఉట్లు కొట్టే వంశస్థులుగా వీళ్ళు ప్రత్యేకతగా కొనసాగుతున్నది అన్నారు. ఈ ఆలయంలో భక్తులు ఏదైతే కోరికలు
కోరుకుంటారో మొక్కలు తీర్చిన వెంటనే వాళ్ళ కోరికలు తీరుతాయని ప్రతీక గా ఉంది,అనంతరం రాత్రి వేళలో భక్తులంతా భజన,భక్తి, కీర్తనలతో నిమగ్నమై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాధనా సకల వసతులు కల్పించినట్లుగా ఆలయ నిర్వాహకులు కృష్ణాష్టమి వేడుకలు వివిధ ప్రాంతాల నుంచి చాలామంది భక్తులు భావోజులు పాలొన్నారు.భక్తులు ఆనంద ఉత్సవాల్లో మునిగి తేలినారు అన్నారు.

## కేజీబీవీ న్యూ లక్ష్మీపురం లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

- బాల్యవివాహాల నిర్మూలనలో ఉపాధ్యాయులది కీలక పాత్ర
- ఏఐడీ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్




**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
భారతదేశ రెండవ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కేజీబీవీ న్యూ లక్ష్మీపురం నందు ఏఐడి సేవా సంస్థ మరియు కేజీబీవీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐడీ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో అతి గొప్ప మైలురాయి చేరుకున్నామని అన్నారు. గత కొంతకాలంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ తో కలిసి యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ క్షేత్రస్థాయిలో బాల్యవివాహాల నిర్మూలనకు నిరంతరం పనిచేస్తుందని అన్నారు నిన్న సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి నవంబర్ 27 ను అంతర్జాతీయ బాల్యవివాహ వ్యతిరేక దినోత్సవం గా ఆమోదించి తీర్మానం చేసిందని ప్రకటించారు. గత మూడు సంవత్సరాలుగా నవంబర్ 27 ను జాతీయ బాల్య వివాహ నిరోధక దినోత్సవం గా నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. 2030 లోపు భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా ప్రకటించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఎవరైనా బాల్య వివాహం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలన్నారు కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఇందిరా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని బాలలతో కలిసి పనిచేయడం తనకు ఎంతో సంతోషం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పుస్తకాల్లోని పాఠాలు మాత్రమే కాకుండా మంచి విలువలు క్రమశిక్షణ నిజాయితీ మరియు జీవితంలో ముందుకు సాగడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తారని ప్రతి ఒక్కరిలోని ప్రత్యేకమైన ప్రతిభను వెలికి తీసి సమాజానికి మంచి పౌరులను అందించడం ఒక ఉపాధ్యాయులకే సాధ్యమవుతుందని అన్నారు పిల్లలంతా ఇష్టపడి చదివి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అపజయాన్ని విజయానికి మెట్లుగా మలుచుకొని ముందుకు సాగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనంతరం ఉపాధ్యాయునులందరినీ శాలువా పూలమాలలతో సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు ఈ సందర్భంగా బాలబాలలందరూ బాల్యవివాహానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సేవా సంస జిలా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, షీ టీం కానిస్టేబుల్ కిరణ్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఇందిరా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**పినపాక,సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
పినపాక నియోజకవర్గం మణుగూరు ఎక్సైజ్ శాఖలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఎక్సైజ్ సీఐ కె. నాగేశ్వర రావు, ఎక్సైజ్ ఎస్సై ఆర్. విజయ్ భాస్కర్ ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, పినపాక నియోజకవర్గ పరిధిలో ఎక్సైజ్ శాఖకు సంబంధించిన కార్యకలాపాలను నిబంధనల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. చట్టవిరుద్ధమైన మద్యం తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ ఎక్సైజ్ శాఖ సేవలను మరింత మెరుగుపరచాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మద్యం నియంత్రణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అధికారులు తమ విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు తమ అనుభవంతో శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ అధికారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పరిధిలో చట్టబద్ధమైన విధానాలను అమలు చేస్తూ ప్రజల సహకారంతో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతపట్లలో ఘనంగా శ్రీ కృష్ణుని జన్మదిన వేడుకలు

- గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్, ఉప సర్పంచ్ కాయిత శ్రీనివాస్ రెడ్డి
- గ్రామపంచాయతీ పాలకవర్గం





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్ మాట్లాడుతూ,శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా గ్రామంలో భక్తులంతా భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని అనుగ్రహం ఉండాలని అన్నారు.గ్రామ ప్రజలు శ్రీకృష్ణుని యొక్క కటాక్ష తో, కరుణ,ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ఉండే విధంగా చూడాలని వేడుకున్నారు.శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు,శ్రీ కృష్ణాష్టమి ఉద్దేశించి తనకిష్టమైన పరమన్నం వెన్న, పాలు, పెరుగు నెయ్యి లాంటి ఆహార పదార్థాలు తనకెంతో ఇష్టం కనుక ఉట్టిలో ఉంచి,యాదవ వంశస్థులైన తరతరాలుగా ఉట్లు కొడుతున్నారు. చెట్టేమోని శ్రీశైలం, చెట్టేమోని సత్యం, దుర్గాప్రసాద్,భాను ప్రసాద్,కన్న ఉత్సాహంగా తమ కులదైవమైన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు కనుక ఉట్లును కొట్టి ఆనందాన్ని వ్యక్తపరిచారు. మన గ్రామంలో ఆనందోత్సవాలతో ఈ కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా గ్రామ ప్రజలు తిలకించాలని అన్నారు. మన ఊరిలో వర్షాలు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు కనుక ఆ కృష్ణుని యొక్క కరుణతో వర్షాలు కూడా బాగా కురయాలని అన్నారు. గ్రామంలో భక్తులంతా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో యువతీ యువకులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, వార్డు నెంబర్లు సంబంధిత ప్రజాసంఘాల బాధ్యులు గ్రామ పెద్దలు గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారని అన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖమ్మం కు రాక అభిమానులు సందడి



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ**
కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ఖమ్మం రాకతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 40వ డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ అహద్ కలిశారు. ఆయన ఖమ్మం రాకతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు.అదేవిధంగా ఖమ్మం నియోజవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీగా టపాసులు కాల్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు..ఆయనను కలవడానికి నాయకులు తరలిరావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్, ఖమ్మం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఫరూక్, ఖైసర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకిర్, రియాజ్, సాయి కుమార్, నసీర్, అవెజ్, ముజమ్మిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు



**మహబూబాబాద్, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ :**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, ఆదర్శ ఉపాధ్యాయుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు జ్ఞానం, వివేకం అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైనదని అన్నారు. ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.దేశ ప్రగతికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల జ్ఞానం, మార్గదర్శనం, అంకితభావం ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, మున్సిపల్ చైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రామ్ లాల్, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నార

# సర్వజ్ఞ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నేటి శుభోదయ :**
సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో "ఉపాధ్యాయ దినోత్సవ (Teachers' Day)" వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల ఛైర్మన్ శ్రీ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మరియు డైరెక్టర్ శ్రీమతి కె. నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. అక్షర జ్ఞానంతో పాటు నైతిక విలువలను, క్రమశిక్షణను బోధించే గురువులను గౌరవించడం మనందరి బాధ్యత. సర్వజ్ఞ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ గారు మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులే. గురువులు చూపించే మార్గంలో పయనించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఉపాధ్యాయుల అంకితభావం, శ్రమకు మేము ఎల్లప్పుడూ గుర్తింపునిస్తూ, వారికి అండగా ఉంటాం" అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషించి (Self-Governance Day) అలరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం తరఫున ఉపాధ్యాయులందరినీ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంభాని నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
స్థానిక ముస్తఫా నగర్ లోని సంబానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. జోయాలుకాస్ షోరూమ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. జోయాలుకాస్ సంస్థ మేనేజర్ సంతోష్ , మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎం అరుణ్ , శాంతినగర్ హైస్కూల్ హెడ్మాస్టర్ చల్లగాని కృపాబాలానందం చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, ఉపాధ్యాయులు సూర్యకుమారి, మీనా, పర్వీన్, ఉష లను శాలువాలు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోయాలుకాస్ సంస్థ మేనేజర్ సంతోష్, విశాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# హియరింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య





**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో సర్ -2026లో భాగంగా ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ శనివారం సందర్శించి పరిశీలించారు.
ఎస్.ఆర్.ఎన్.బి.జి.ఎన్.ఆర్. కాలేజీ, బల్లేపల్లి, రఘునాథ పాలెం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను సందర్శించిన కమిషనర్, అక్కడ కొనసాగుతున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు.అంతే ప్రజల నుంచి ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను స్వీకరిస్తున్న విధానం, దరఖాస్తుదారుల నుంచి అవసరమైన , పత్రాలు తీసుకుంటున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు.అలాగే హియరింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, బిఎల్ఓ లతో కమిషనర్ మాట్లాడి, హియరింగ్ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది, ఎలాంటి ఇబ్బందులు అయినా ఎదురవుతున్నాయా, దరఖాస్తుల స్వీకరణ సక్రమంగా జరుగుతోందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు, బిఎల్ఓ లకు కమిషనర్ సూచించారు. దరఖాస్తుదారుల నుంచి అవసరమైన పత్రాలను స్వీకరించి, ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# కురవి ప్రభుత్వ భూములు ఎవరి స్వాధీనంలో..?

- **275 ఎకరాల 22 గుంటలపై స్పష్టతేదీ?**
- **అబాది భూమి 43 ఎకరాల 09 గుంటలు**
- **సర్వే నంబర్ల వారీగా వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్**






**మహబూబాబాద్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రికార్డుల ప్రకారం గ్రామ పరిధిలో మొత్తం 275 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు పేర్కొంటుండగా, అందులో అబాది (జనావాస) భూమి 43 ఎకరాల 09 గుంటలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అబాది భూమి ప్రస్తుతం ఎవరి స్వాధీనంలో ఉంది? ఏ మేరకు ప్రభుత్వ ఆధీనంలో ఉంది? ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**- సర్వే నంబర్ల వారీగా వివరాలు వెల్లడించాలి**

ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్, ఉప సర్వే నంబర్, విస్తీర్ణం, భూమి స్వభావం, ప్రభుత్వ భూమిగా నమోదైన రికార్డు, ప్రస్తుత వినియోగం, ఆక్రమణ పరిస్థితి తదితర వివరాలను అధికారులు బహిరంగపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా అబాది భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు ఒకేలా ఉన్నాయా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

**- రికార్డులు-క్షేత్రస్థాయి పరిస్థితులపై సమన్వయ పరిశీలన**

భూములపై వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు పహాణీ, అడంగల్, ఆర్ఓఆర్, సెత్‌వార్, ఎఫ్ఎంబీ, టిప్పన్, కాసరా పహాణి ప్రభుత్వ భూముల రిజిస్టర్లు వంటి సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించడంతో పాటు, అవసరమైతే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని కోరుతున్నారు. అదేవిధంగా సంబంధిత భూములపై రిజిస్ట్రేషన్ శాఖలో నమోదైన పత్రాలు కూడా పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో వాటిని సరిపోల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల పేర్లపై రిజిస్ట్రేషన్ అయిందా? ఏదైనా పట్టా, హక్కు పత్రం ఆధారంగా స్వాధీనం మారిందా? లేక రికార్డుల్లో ఒక విధంగా ఉండి క్షేత్రస్థాయిలో మరో విధంగా ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలని కోరుతున్నారు.

**- ప్రభుత్వ భూముల రక్షణపై నిబంధనలు అమలు చేయాలి**

ప్రభుత్వ భూములు అనధికారిక ఆక్రమణకు గురికాకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. తెలంగాణ భూ ఆక్రమణ నిరోధక చట్టం, 1905 ప్రకారం ప్రభుత్వ భూమిపై అనధికారిక ఆక్రమణ ఉంటే సంబంధిత అధికారులకు చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం ఉంది. అలాగే తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం, 2020 పరిధిలో భూముల హక్కులు, రికార్డుల నిర్వహణకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

**- సమగ్ర సర్వేతో వాస్తవాలు వెలుగులోకి..**

అందువల్ల కురవి గ్రామ రెవెన్యూ పరిధిలోని మొత్తం ప్రభుత్వ భూములను సర్వే నంబర్ల వారీగా గుర్తించి, జీపీఎస్, క్షేత్రస్థాయి సర్వేతో హద్దులు నిర్ధారించి, ప్రతి భూమికి సంబంధించిన ప్రస్తుత స్థితిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. రెవెన్యూ రికార్డులు.., రిజిస్ట్రేషన్ పత్రాలు.., క్షేత్రస్థాయి పరిస్థితులను సమన్వయం చేసి సమగ్ర విచారణ నిర్వహిస్తే ప్రభుత్వ భూములపై నెలకొన్న అనుమానాలకు తెరపడటంతో పాటు, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రభుత్వ భూముల వివరాలను పారదర్శకంగా బహిరంగపరచి, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఖమ్మంలోనిమామిళ్లగూడెం అర్బన్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు

- **వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : రామారావు**







**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
ఖమ్మం నగర పరిధిలోని మామిళ్లగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని ల్యాబొరేటరీ వ్యాక్సినేషన్ గది, మెడిసిన్ స్టోర్ రూమ్‌లను స్వయంగా పరిశీలించారు. ల్యాబ్‌లో రోగులకు అందుతున్న డయాగ్నస్టిక్ సేవల వివరాలను, స్టోర్‌లో అందుబాటులో ఉన్న మందుల నిల్వల రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం పీహెచ్‌సీ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్ సి డి, స్క్రీనింగ్ & పోర్టల్ అప్‌డేట్: నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) స్క్రీనింగ్ నూరు శాతం పూర్తి చేయాలని, చికిత్స పొందుతున్న రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఫాలో-అప్ చేస్తూ పోర్టల్‌లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. మీ ప్రణాం యాప్. సిబ్బంది అంతా విధిగా 'మీ ప్రణాం' అటెండెన్స్ యాప్‌లో ఎన్‌రోల్‌మెంట్ పూర్తి చేసుకుని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. హెచ్ ఎం ఐ ఎస్ డేటా నమోదు: ప్రతి నెలా 5వ తేదీ లోపు హెచ్‌ఎంఐఎస్ డేటా ఎంట్రీని ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. వ్యాక్సినేషన్ లక్ష్యాలు: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో టీకాలు అందించడంతో పాటు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విపిడి కేసుల గుర్తింపు: క్షేత్రస్థాయిలో వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే సామాన్య రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్ కృష్ణ చైతన్య, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

- **-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘాలు.**



**పినపాక, సెప్టెంబర్ 5 , నేటి శుభోదయ :**
పినపాక నియోజకవర్గం మణుగూరు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలని టీయూసీఐ, ప్రగతిశీల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెల్ల అశోక్, పి. సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు.పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నా కాంట్రాక్ట్ కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వారు స్పష్టం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకుంటే సింగరేణి వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు వి. జానయ్య, విజయ్ తదితరులు తెలియజేశారు.

# ఉపాధ్యాయుల శ్రమను వెలకట్టలేనిది

**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా ఉపాధ్యాయుల స్థానాన్ని పరిచీ చేయలేరని వారి గుర్తింపు ఎప్పటికీ ఉంటుందని కేఎండిసి ప్రిన్సిపాల్ కెవి రమణ రావు పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో వారు ఉన్నత స్థాయి ఎదగడానికి ఉపాధ్యాయులు మార్గదర్శ కులని ఆయన అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమన నీ ఆయన తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కేఎండిసి కళాశాలలోని కాలోజి నారాయణరావు సెమినార్ హాల్ లో ఐక్యూఏసి రైజింగ్ స్టార్ క్లబ్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి ప్రముఖ తత్వవేత్త విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థితో పాటు క్రమశిక్షణతో నైతిక విలువలు పెంపొందించుకోవాలని అప్పుడే వారి విద్యకు సార్థకత ఏర్పడుతుందని ఉద్బోధించారు. కళాశాలకు ఉన్నత సేవలు అందించిన సీనియర్ అద్యాపకులైన తెలుగు విభాగ అధిపతి డాక్టర్. సిహెచ్ ఆంజనేయులు ను. కెమిస్ట్రీ విభాగాధిపతి బి గీత. వృక్ష శాస్త్ర అధిపతి ఎస్ గీత ను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం కేకులు కట్ చేశారు. నీ జయంతి వేడుకల్లో కళాశాల వివిధ విభాగా



లకు చెందిన అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు ఆనంద ఉత్సవాల మధ్య వేడుకుని జరుపుకున్నారు.

# నేడు గురు పురస్కారోత్సవం

- ముఖ్య అతిధిగా ఆర్టీఐ కమీషనర్ పీవీ

**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఆనందలహరి సాంస్కృతిక సేవాసంస్థ,మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జూబ్లీపుర లోని జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ లో ఎంపికైన గురువులకు పురస్కారాలు ప్రదానం చేయబడతాయని వందేభారత్ చిత్ర దర్శక నిర్మాత మల్లం రమేష్,కమేడియన్,వ్యాఖ్యాత మొగిలి గుణకర్ తెలిపారు.ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే



కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ పీవీ శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొంటారని, ఆయన చేతులమీదుగా పురస్కార ప్రదానం జరుగూతుందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు,మేధావులు,విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# మణుగూరులో యువకుల ఘర్షణ... నడిరోడ్డుపై హల్ చల్





**పినపాక, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** మణుగూరు పట్టణంలో శుక్రవారం రాత్రి యువకుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి: పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం రాత్రి వేళ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రహదారిపై వెళ్తున్న ఓ ఆటోలో ఉన్న ఇద్దరు యువకులకు, టాటా మ్యాజిక్ వాహన డ్రైవర్‌కు మధ్య స్వల్ప విషయంలో మొదలైన మాటమాట పెరిగి పెద్దదైంది. ఈ క్రమంలో కోపంతో రగిలిపోయిన ఆటోలోని సదరు ఇద్దరు వ్యక్తులు టాటా మ్యాజిక్ డ్రైవర్‌పై భౌతిక దాడికి దిగారు.ఎదురుదాడికి దిగిన టాటా మ్యాజిక్ డ్రైవర్, ఆవేశంలో ఆటో అద్దాలను ధ్వంసం చేశాడు. దీంతో ఇరు వర్గాల మధ్య గొడవ మరింత తీవ్రమై, నడిరోడ్డుపైనే యువకులు ఒకరినొకరు నెట్టుకుంటూ హంగామా సృష్టించారు. దాదాపు అరగంట పాటు ఈ ఘర్షణ కొనసాగడంతో ప్రధాన రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి తీవ్ర స్థాయిలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. భయాందోళనకు గురైన స్థానికులు, వాహనదారులు దూరంగా వెళ్లిపోయారు.

# రెజోనెన్స్ శ్రీనివాస నగర్ లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు





**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఖమ్మం శ్రీనివాస నగర్ లో గల పాఠశాలలో చాలా ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నారు. శనివారం మా పాఠశాలలో స్కూల్ సెల్ఫ్ గవర్నమెంట్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం టీచర్స్ డే సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురువుల స్థానంలో పాటలు బోధించడం, పాఠశాల పరిపాలన భాద్యతలు చేపటడం జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. జాతియగితంతో ప్రారంభమైన ఈ వేడుకలో విద్యార్థులు ప్రిన్సిపాల్, టీచర్లు, క్లాసు ఇంచార్జులు, ఏ ఓ ల వంటి భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేంద్ర కుమార్, నీలిమ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వం లక్షణాలు, సమయ పాలనా, క్రమ శిక్షణ భాద్యత భావం వంటి విలువలను అభ్యసించాలని తెలియజేసారు. ఇలా పాఠశాలలో ఒక ప్రత్యేక వాతావరణం నెలకొన్నది అని సంతోషం వ్యక్త్యం చేసారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్తులో బాధ్యతయుత మైన పౌరుడుగా ఎదగడానికి దోహదపడతాయని విద్యార్థులకు తెలియజేసారు. చివరగా అందరు కలిసి గురువులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

# శ్రీ ఆదర్శలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్రను పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉన్నత భావాలతో ఆదర్శవంతంగా ఎదగాలని ఆయన సూచించారు. విద్యార్థులే ఉపాధ్యాయుల అవతారాలు ఎత్తి రోజంతా పాఠాలు బోధించారు. విద్యార్థుల పాఠ్యాంశ బోధన ఆకట్టుకుంది. విద్యార్థులే



ఉపాధ్యాయులుగా వ్యవహరించడంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. బోధనలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బిమల్ కుమార్, సుజాత, శిరీష, ఝాన్సీ, నాగదుర్గ, భార్గవి పాల్గొన్నారు.

# ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** నగరంలోని స్థానిక శ్రీనివాసనగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా కోలాహలంగా జరిగాయి. భారత మాజీ రాష్ట్రపతి, మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ " జాతి నిర్మాణంలో, సమాజానికి మంచి పౌరులను అందించేది ఉపాధ్యాయుడు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థానాలకు చేర్చడంలో గురువుల పాత్ర అతులితమైనదని" అన్నారు. అలాగే "మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో నూతన సాంకేతికతను జోడిస్తూ అహర్నిశలు స్కూల్ అభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులకు, అలాగే ఎస్వీఎం స్కూల్ విద్యార్థులను రాష్ట్ర జాతీయస్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దుతున్న మా ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ " కేవలం పుస్తకాల పరిజ్ఞానమే కాకుండా విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక స్పృహ నేర్పించడమే నిజమైన విద్య అని అలాగే ఉపాధ్యాయుడు స్థానం అత్యున్నతమైనదని, విద్యార్థుల భవిష్యత్తును వెలిగించే దివిటీలు ఉపాధ్యాయులే అని వారి శ్రమ, అంకితభావమే ఎస్వీఎం స్కూల్ సాధిస్తున్న విజయాలకు మూల స్తంభం" అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, డాన్సులు విశేషంగా అలరించాయి. విద్యార్థులు తమ ప్రియమైన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు. అనంతరం పాఠశాల తరపున యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచముఖ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు

- 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన బాగీలేకర్ భగవాన్



**సంగారెడ్డి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
సదాశివపేట సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో గల శ్రీ పంచముఖ హనుమాన్ మందిరంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం భగలేకర్ భగవాన్ కుటుంబ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమి నాడు ప్రత్యేక పూజలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తారు. అన్నప్రసాద కార్యక్రమానికి అవసరమయ్యే 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు భగవాన్ ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా బగిలేకర్ భగవాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులను నిషేధించాలన్నారు. మంచి భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ నాగుల మానెమ్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు మంబిగారి ఆంజనేయులు భగవాన్ కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు సగ్గం రాములు, నాగుల విజయ్ కుమార్, గురుగుల నాగరాజు, బోయిని జగదీశ్వర్, చంద్రకాంత్, బోయిని రాము తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీసు ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం ద్వారా రక్షాబంధన్

- ఆధ్యాత్మిక సందేశంతో నశా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం



**సంగారెడ్డి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
సదాశివపేట, సెప్టెంబర్ 5: ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, సంగారెడ్డి–సదాశివపేట బ్రహ్మకుమారీస్ ఆశ్రమం ఆధ్వర్యంలో సదాశివపేట దుర్గమ్మ గుడి ప్రాంగణంలో రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక సందేశ కార్యక్రమం మరియు నశా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సదాశివపేట మున్సిపల్ అధికారులు, మున్సిపల్ శ్రామికులు, పారిశుద్ధ్య కార్మికులు మరియు పలువురు పట్టణ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రాజయోగిని రాధిక గారు రక్షాబంధన్ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ, రాఖీ అనేది కేవలం ఒక దారం మాత్రమే కాదని, అది పవిత్రత, ఆత్మీయత, పరస్పర రక్షణ మరియు మంచి సంస్కారాలకు ప్రతీక అని తెలిపారు. మన జీవితంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకోవడం ద్వారా కుటుంబంలో, సమాజంలో ప్రేమ, శాంతి, సామరస్యం నెలకొంటాయని వివరించారు.అనంతరం నశా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా వ్యసనాల వల్ల వ్యక్తి, కుటుంబం మరియు సమాజంపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. మద్యం, మాదకద్రవ్యాలు మరియు ఇతర దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన మరియు విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరితో సామూహికంగా వ్యసన ముక్త భారతదేశం గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. రాజయోగ ధ్యానం ద్వారా మనస్సును శక్తివంతంగా, సానుకూలంగా మార్చుకొని, ఆత్మబలాన్ని పెంపొందించుకోవడం ద్వారా వ్యసనాల నుండి విముక్తి పొందవచ్చని రాజయోగిని రాధిక వివరించారు.కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వ్యసన విముక్తి ప్రదర్శిని అందరినీ ఆకట్టుకుంది. వ్యసనాల దుష్ప్రభావాలు, వాటి నుండి బయటపడే మార్గాలు మరియు ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రదర్శిని ద్వారా అవగాహన కల్పించారు. అదేవిధంగా, మంచి సందేశాత్మక తెలుగు టెలిఫిల్మ్‌ను టెలివిజన్ ద్వారా ప్రదర్శించి, హాజరైన వారిలో వ్యసన విముక్తి, కుటుంబ విలువలు మరియు సానుకూల జీవన విధానంపై చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేట బ్రహ్మకుమారీస్ ఆశ్రమం నుండి రాజయోగిని రాధిక గారు, రాజవర్ధన్ రెడ్డి, శంకర్, నర్సింలు, స్వప్న తదితరులు పాల్గొని కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో వ్యసన విముక్తి, పవిత్రత, ఆధ్యాత్మికత మరియు సానుకూల జీవన విధానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలనే సందేశాన్ని అందించారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై దంసలాపురం చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య











**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.మున్నేరు నదిలో ప్రస్తుతం నీటి ప్రవాహం తక్కువగా ఉన్న నేపథ్యంలో, వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా దంసలాపురం చెరువును మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై దామరకుంటలో బీఆర్ఎస్ వినూత్న నిరసన

- ఇంటింటికీ 'ప్రభుత్వ బాకీ కార్డుల' పంపిణీ
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏవీ? ప్రజలకు సమాధానం చెప్పాలి
- అధికారంలో ఉండి ధర్నాలు చేయడం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనం
- మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్ ధ్వజం



**గజ్వేల్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, ప్రభుత్వం ప్రజలకు బాకీ పడ్డ పథకాలు, హామీల వివరాలతో కూడిన కార్డులను గ్రామంలోని ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, తమ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుండడం హాస్యాస్పదంగా, సిగ్గుచేటుగా ఉందని విమర్శించారు. అధికార పార్టీలో ఉన్న నర్సారెడ్డికి నిజంగా దమ్ముంటే ప్రభుత్వంతో మాట్లాడి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని, ఆ పని చేతకాకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు తప్ప కాంగ్రెస్ పార్టీ కొత్తగా సాధించిందేమీ లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుత పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రి బాల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ పత్తి ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎక్స్లెంట్ భాష హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం : ఎక్సలెంట్ స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్







**పినపాక, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్‌లోని ఎక్సలెంట్ భాషా హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి గౌరవాన్ని చాటుకున్నారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని విద్యార్థులు కొనియాడారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినప్పుడే గురువులకు నిజమైన బహుమతి అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఉపాధ్యాయులు సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకోవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎండి యాకూబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బందారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కటాఫ్ డేట్ తీసేసి అర్హులైన బీడీ కార్మికులందరికీ చేయూత పెన్షన్ ఇవ్వాలి

- **తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ ల డిమాండ్**







**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ :** ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కటాఫ్ డేట్ తీసేసి అర్హులైన బీడీ కార్మికులందరికీ చేయూత పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగడి బజార్ నుండి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు శనివారం నాడు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రంను తహసీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతు రాష్ట్రంలో ఏడు లక్షల 50 వేల మంది బీడీ కార్మికులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1,50,000 మంది బీడీ కార్మికులు ఉన్నారని. చాలీచాలని కూలితో దినదిన గండముగా దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. వ్యవసాయ రంగం తర్వాత బీడీ పరిశ్రమని రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమగా ఉన్నదన్నారు. పాలకవర్గాలు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు మాత్రమే హామీ ఇచ్చి వారి ఓట్ల దుల్పు కొని వీరికి ఎగనాగం పెడుతున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కలరస్తూ అనేక హక్కులను కాదరాచారన్నారు. మోడీ కార్మిక వర్గ వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు యాజమాన్యం బీడీ కార్మికులకు అనేక చట్టాలను నిరాహాటంగా ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు, గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీడీ కార్మికులకు అందరికీ పెన్షన్ జీవనపుతిస్తామని హామీ ఇచ్చి తర్వాత కట్ ఆఫ్ డేటు అనేది పెట్టి బీడీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు దీనివల్ల జీవనభృతికి నోచుకోకుండా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు తమరు ఇట్టి కేసీఆర్ విధానాలను తప్పుపడుతూ మీరు అధికారంలోకి రాగానే బీడీ కార్మికులకు 28-02-2014. విధించడం వల్ల వేలాది మంది బీడీ కార్మికుల నోట్లో మన్నుగొట్టినట్లయితే పెన్షన్ రాకుండా అనరులుగా గుర్తించబడ్డారన్నరని మీరు అధికారంలోకి రాగానే కటాఫ్ డేట్ తీసేసి అర్హులైన ప్రతి బీడీ కార్మికురాలికి చేయూత పెన్షన్ ద్వారా పెన్షన్ అందజేస్తానని పాతవారికి 4016 ఇస్తానని హామీ ఇంచి విస్మరించడం సోషనీయం అన్నారు. ప్రస్తుతం మృతులతో పాటు దివ్యాంగులు తదితరులకు పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చి బీడీ కార్మికులకు ఇవ్వకపోవడం బీడీ కార్మికుల పోట్టగొట్టటమేనన్నారు. అన్నామో రామచంద్ర అంటూ బతుకుతున్న బీడీ కార్మికులకు తక్షణమే చేయుట పెన్షన్ ద్వారా ప్రతి ఒక్క కార్మికురాలికి ఇవ్వాల్సిన అవసరం ఉందని అనడు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఇట్టి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారని మీరి సమస్య ను అర్థం చేసుకొని తక్షణమే వీరికి పెన్షన్ ఇవ్వాలి. లేకపోతే కార్మికులతోని పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు చేపట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని వారు హేచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు K రాజేశ్వర్ అధ్యక్షత వహించి మాట్లాగా, తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వి సత్తేమ్మ లు, రాష్ట్ర నాయకురాలు పి రమలు ప్రసంగించ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కిశోర్, ఏఐయుకెఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్మూర్ డివిజన్ ప్రధానకార్యదర్శి ఆర్ దామోదర్, ఏపికెఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉపాధ్యక్షులు బి కిషోర్, POW డివిజన్ కార్యదర్శి ఆర్ పుష్పలత, డివిజన్ నాయకులు బి లావణ్య, ఇ జమున, జీ ప్రవీన, ఏఐయుకెఎస్ నాయకులు జీ బబ్లు, ఎల్ గోపి, జిపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఓ ఆశన్న, నాయకులు ఎస్ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ సురేఖను మంత్రి పదవి తొలగించడం- బాధాకరం అన్యాయం

- **కొండాదంపతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలి మీ వెంటమేము నడవడానికి సిద్ధం**
- **వైయస్సార్ వీరాభిమాని జగనన్న సైనికుడు బచ్చగళ్ళ శ్రీరాములు**



**ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తొర్రూర్ గ్రామంలో వైయస్సార్ వీరాభిమాని జగనన్న సైనికుడు బచ్చగళ్ళ శ్రీరాములు మాట్లాడుతూ, కొండాసురేఖను మంత్రివర్గం నుండి తొలగించడం చాలా బాధాకరం అన్యాయం అని అన్నారు.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వైఎస్సార్ వెన్నంటే ఉంటూ వైఎస్సార్ మరణించిన తర్వాత తన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి వెంట నడిచి ఓదార్పుయాత్రలో పాలొన్నారు. అనంతరం వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ను వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరులుగా వైయస్సార్ ఆశయ సాధనపని చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొండా దంపతులు మంచి పేరు తెచ్చుకున్నారు తెలంగాణ రాష్ట్రం ఉద్యమం సమయంలో జరిగిన పరిణామాలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంపై దృష్టి పెట్టకపోవడంతో ఎటు తోచలేక ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండాదంపతుల మధ్య జరిగిన చిన్నపాటి మాటల యుద్ధంలో పార్టీ క్రమశిక్షణలో భాగంగా కొండా సురేఖను మంత్రి పదవి నుండి తొలగించారు. మొదటి నుండి కొండ సురేఖ పలు మీడియాలలో కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పనిచేసిన వాళ్లకు సరైన గౌరవం లేదు వైయస్సార్ అనుచరులకు అండలేదు అని చెప్పు తూనే అప్పుడప్పుడు మీడియాలో పలుమార్లు తనఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీలోము క్కుసూటిగా మాట్లాడిన నాయకులకు ఎమ్మెల్యేలకు సరైన స్థానం ఉండదు అని తన కూతురు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కొండా సురేఖ దంపతులు సరైన నిర్ణయం తీసుకొని రాజకీ యంగా మీకు తగిన గుర్తింపు తెచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డిని దృష్టిలో పెట్టుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్ కాంగ్రెస్ పార్టీలో చేరాలి తెలంగాణ రాష్ట్రంలో వైయస్సార్ అభిమానులకు అండగా ఉండాలి మీవెంట వైయస్సార్ అభిమానులు జగనన్న సైనికులు మీ వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారు అనిఅన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న సదాశివపేట ఉపాధ్యాయులు




**సంగారెడ్డి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సదాశివపేట మండలం నుండి ఆరుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకోన్నారు.అవార్డు గ్రహీతలు:- కృష్ణయ్య – ప్రధానోపాధ్యాయులు పెద్దాపూర్ ఉన్నత పాఠశాల,అస్మా సుల్తానా –ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్.ఎ ఫిజికల్ సైన్స్ (ఉర్దూ) సదాశివపేట్,శ్రీనివాస్ – ఫిజికల్ డైరెక్టర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట్,బి. జర్నయ్య – సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు,నిజాంపూర్ ప్రాథమిక పాఠశాల,జి. నవనీత – సెకండరీ గ్రేడ్ టీచర్, నిజాంపూర్ కాలనీ,ఎం.డి అర్షద్ – ప్రాథమిక పాఠశాల (ఉర్దూ)వెల్టూర్,వీరు ఈ పురస్కారాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా విద్యాధికారి రోహిణి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ సదాశివపేట మండలానికి ఆరు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు రావడం సంతోషకరమైన విషయం అన్నారు. ఇందులో ఉపాధ్యాయుల కృషి ఉందన్నారు. అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను మండల విద్యాధికారి యన్ శంకర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సాయిలు, రామకృష్ణ, ఉపాధ్యాయులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్పోలీస్ సంక్షేమ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని చాటుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠ్యాంశ బోధించి ఆకట్టుకున్న విద్యార్థులు సోహిత్, ఆసియా ఫిర్దోస్, హర్షిత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడారంగంలో గ్రామీణ ప్రతిభ: సాయ్ (SAI) హాకీ అకాడమీకి తుంపల్లి విద్యార్థినులు ఎంపిక




**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ, తుంపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు బాదావత్ అఖిల, బాదావత్ పల్లవి జాతీయ స్థాయి గుర్తింపు పొందిన 'స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా' (SAI) హాకీ అకాడమీకి ఎంపికై సత్తా చాటారు.హైదరాబాద్‌లోని గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక ఎంపిక పోటీలలో వీరిద్దరూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఈ అవకాశం దక్కించుకున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు 'సాయ్' ఆధ్వర్యంలో ఉచిత వసతితో కూడిన ఉన్నత స్థాయి హాకీ శిక్షణ లభించనుంది.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి అకాడమీకి విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సహకరించిన పిఈటి నాగేష్‌తో పాటు అఖిల, పల్లవిలను ఎంఈఓ రాములు, గ్రామ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ లత మరియు నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విశాల్ గంగారెడ్డి, కార్యదర్శి ఎస్. రమణ అభినందించారు. సరైన ప్రోత్సాహం అందిస్తే గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో అద్భుతాలు సృష్టిస్తారని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు.

# గీతాంజలి లో ఘనంగా ఉపాధ్యాయదినోత్సవం



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించిన విధంగా ఉత్తమ విలువలతో, ఉత్తమ క్రమశిక్షణతో, ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాన్ని సాధించాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ఆదివారం | హైదరాబాద్
06 - 09 - 2026
www.netisubhodaya.com



# టీఎంజేఫ్ సమరశంఖం

- మహాసభలకు కదలిరండి : టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ పిలుపు





**వరంగల్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఫ్) మూడో రాష్ట్ర మహాసభలను ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు టీఎంజేఫ్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్రంలోని మాదిగ జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండలో టీఎంజేఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మాదిగ జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన ఇబ్బందులు, జర్నలిస్టుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా బూర్గుల నాగేందర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకగా పనిచేస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మాదిగ జర్నలిస్టులకు వృత్తిపరంగా సమాన అవకాశాలు, తగిన గుర్తింపు, సంక్షేమం, భద్రత కల్పించే అంశాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని నాగేందర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగే మూడో రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో టీఎంజేఫ్ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్, పసుల తిరుపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సందేల రాజు, జిల్లా కార్యదర్శులు భాస్కర్, శ్రీకాంత్, సీనియర్ నాయకుడు పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు గణిపాక అనిల్, వడ్డేపల్లి రాజు, బరిగెల కార్తీక్, దామెర ప్రవీణ్, జన్ను అనిల్, హనుమకొండ విజయ్, దామెర వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టూ వీలర్ మెకానిక్ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత




**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ**

ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ సోదరులకు జనవరి నెలలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 2600 మందికి భారత్ పెట్రోలియం , విభాగం భారత్ ఆరోగ్య భీమా చేయించడం జరిగింది. ఇన్సూరెన్స్ కు ఆర్కే ఎంటర్ప్రైజెస్ అధినేత ప్రతాపనేని రవి ఆధ్వర్యంలో భీమ చేయించడం జరిగింది. నున్న సందీప్ 180000, నున్న ఉషారాణి 31000,నాగులు మీరా27000, మహంకాళి రామాచారి 28000,బోయినపల్లి యుగంధర్ 53000, ఆళ్లకుంట్ల యాదగిరి 55000, వెంకటేష్ 17000.మొత్తం నాలుగు లక్షల రూపాయలు ఆర్కే ఎంటర్ప్రైజెస్ ప్రతాపనేని రవికుమార్ చేతుల మీదుగా చెక్కులు అందించడం జరిగింది ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు మాట్లాడుతూ మెకానిక్ కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు ఇప్పించడం ఎంతో సంతోషకరమైన విషయం. శనివారం మెకానిక్ యూనియన్ ఉండటం వలన మెకానిక్ లకు ఏ ఆపద వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని అదేవిధంగా రాబోయే రోజుల్లో మెకానికులు అందరూ యూనియన్ లో సభ్యత్వం కలిగి ఉండాలని సభ్యత్వం కలిగిన మెకానిక్ సోదరులందరికీ యూనియన్ అండగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు బ్రహ్మాచారి, గౌరవ అధ్యక్షులు నున్న అప్పారావు, సలహాదారుడు హమీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుల్లెట్ సయ్యద్ అన్వర్, ప్రచార కార్యదర్శి బైరోజు శేషు, మండే నరసింహారావు, షరీఫ్, నరేష్ తదితరులు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల ఫార్మ్ హౌస్ పాలనకు -1000రోజుల ప్రజాపాలనను ప్రజలు గమనిస్తున్నారు

- బిఆర్ఎస్ పాలనలో హామీలు గాలికొదిలిన మంచిరెడ్డికి కాంగ్రెస్ ను విమర్శించే అర్హత లేదు
- పదేళ్ల బిఆర్ఎస్ పాలన అవినీతి మయం ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన వైనం
- కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్
- ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం



**ఇబ్రాహీంపట్నం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** మంచాల మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు పది సంవత్సరాల ఫార్మ్ హౌస్ పాలనకు కాంగ్రెస్ ప్రజా పాలనకు తేడా ప్రజలకు తెలుసునని పది సంవత్సరాలు కెసిఆర్ కుటుంబం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని దోచుకొని మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ మాట ఇచ్చి తుంగలో తొక్కిన హామీలను మరిచిపోయి మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డికి పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని పనులను 1000 రోజుల్లోనే ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు కనబడట్లేదా అని ప్రశ్నించారు.సోనియాగాంధీ మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని ఫింఛన్లు ఇవ్వలేని పరిస్థితిని గత ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు రేవంత్ రెడ్డి సీఎం అయిన తరువాత ఆర్థిక వ్యవస్థ గాడిలో పెట్టి ప్రతీనెల ఒకటో తారీకున జీతాలు ఇస్తూ కెసిఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నాడని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని వాగ్దానాలు చేశారని ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే 8లక్షల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని కొత్తగా 15లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని పేర్కొన్నారు పదేళ్లలో ఎన్నడూ ఆలోచన చేయని సన్నబియ్యంను రేషన్ షాపుల ద్వారా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళలను చిన్నచూపు చూశారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లకు ఉచిత కరంటు ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామంటూ ప్రతీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీలను ఇచ్చారని ఏఒక్కటీ నెరవేర్చకుండా రైతుల చేతులకు బేడీలు వేసి వరి వేస్తే ఉరి అంటూ ప్రకటనలు ఇచ్చి రైతులను మోసం చేశారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేసిందని రైతు భరోసా సాయం పెంచిందని సన్న వడ్లకు క్వింటాలు 500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుందని అన్నారు.బిఆర్ఎస్ ఇంటికొక ఉద్యోగం నిరుద్యోగ భృతి అంటూ అధికారంలోకి వచ్చి కెసిఆర్ కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని నిరుద్యోగులకు బర్రెలు గొర్రెలు అంటూ మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లోనే 72వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకం చేశారని ఇంకా వేల పోస్టులు భర్తీ దశలో ఉన్నాయని అన్నారు.కెసిఆర్ అధికారంలోకి కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ దొంగ హామీలిచ్చి పదేళ్ల పాలనలో విద్యా రంగాన్ని నాశనం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అల్పాహార భోజనాలతో ప్రభుత్వ విద్యను పటిష్టం చేస్తున్నారని అన్నారు.పదేళ్లలో ఏనాడూ అమరవీరుల కుటుంబలను ఉద్యమకారులను పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి వారి త్యాగాలకు గుర్తింపు ఇస్తున్నారని అన్నారు.కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు పంచుకొని తిన్నారని ప్రతీ పథకంలో స్కామ్ లు జరిగాయాని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆరుట్ల వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా గౌడ్ బుట్టి కృష్ణ ఆర్ల మల్లేష్ ఆమంచ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే కొండా సేవా మార్గం

- శాంతి నిలయంలో ఘనంగా మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండా జన్మదిన వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**

మాజీ జెడ్పీటీసీ, ప్రజా సేవకులు బానోత్ కొండా జన్మదిన వేడుకలను బోనకల్ మండల కేంద్రంలోని శాంతి నిలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కొండాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతి నిలయంలోని చిన్నారులకు బిస్కెట్లు, పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు మాట్లాడుతూ.. బానోత్ కొండా రాజకీయ పదవులను ప్రజా సేవకు ఒక వేదికగా మాత్రమే భావిస్తూ, తనకు సాధ్యమైనంత మేరకు పేదలు, నిరుపేదలు, పిల్లలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. జన్మదిన వేడుకలను కూడా ఆర్భాటాలకు దూరంగా ఉన్న కొండ శ్రేయోభిలాషులు మానవత్వాన్ని చాటేలా చిన్నారులతో కలిసి జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రజల కష్టాల్లో భాగస్వామిగా నిలిచి, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న కొండాకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.“పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనే తపన, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలనే మానవత్వం బానోత్ కొండా ప్రత్యేకత” అని సుధాకర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, తెల్లూరి రమేష్, చిట్టూరి ప్రసాద్, షేక్ మీరా సాహెబ్, మరిధు శేషు, జరుపుల శివకృష్ణ, షేక్ బాజీ, టైగర్ మల్లెల వేలాద్రి, గంగుల పుల్లయ్య, సాయి ఆదిత్య, సిద్ధు, భూక్యా శీను, రాజగోపాల శ్రీను తదితరులు పాల్గొని బానోత్ కొండాకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టు నేత కర్రీ అనిల్ రెడ్డిని పరామర్శించిన పినపాక సత్యమేవ జయతే బృందం



**పినపాక, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం టీవీ9 సీనియర్ రిపోర్టర్ కర్రీ అనిల్ రెడ్డి సతీమణి సరళ రెడ్డి ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన సంగతి విదితమే. ఈ విషాదకర సంఘటనతో అనిల్ రెడ్డి కుటుంబంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం పినపాకకు చెందిన 'సత్యమేవ జయతే' ప్రెస్ క్లబ్ సభ్యులు అనిల్ రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యమేవ జయతే సంస్థ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ఉపాధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు నిమ్మ లింగారెడ్డి స్వర్గీయ సరళ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కాసేపు మౌనం పాటించి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# కుడా చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి

- ఘనంగా ప్రమాణ స్వీకారం.. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సుధారాణికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ హాజరై గుండు సుధారాణిని అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కుడా చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణికి బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ నగరం, పరిసర ప్రాంతాల అభివృద్ధిలో కుడా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు.కుడా పరిధిలో పెరుగుతున్న పట్టణ అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతూ, వరంగల్ నగర అభివృద్ధికి మరింత ఊతమివ్వాలని నాయకులు కోరారు.కార్యక్రమంలో 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నలొండ రమేష్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్, కొమ్ముల సందీప్, ఇనుగాల బాబు లెనిన్, తత్తర లక్ష్మణ్, బత్తుల వినోద్, వెల్దండి లక్ష్మణ్, మార్త ఆంజనేయులు, తోట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- కృతజ్ఞతకు మించిన గురుదక్షిణ లేదు : ఎంపీడీఓ సంకీర్త్
- నవసమాజ నిర్మాత ఉపాధ్యాయుడు : ఎంఈఓ కొమరం నాగయ్య





**పినపాక, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పినపాక రైతువేదికలో ఎంఈఓ కొమరం నాగయ్య ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ సంకీర్త్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సంకీర్త్ మాట్లాడుతూ, స్వార్థం లేకుండా విద్యార్థుల విజయాన్నే తన విజయంగా భావించేది ఒక్క ఉపాధ్యాయుడేనని కొనియాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఆ జీవితానికి సార్ధకతను, మంచి ప్రవర్తనను గురువే అందిస్తారని చెప్పారు. గ్రూప్స్ సాధించిన తర్వాత తన విజయాన్ని ముందుగా ఉపాధ్యాయులకే తెలిపానని, ఏ స్థాయిలో ఉన్నా గురువులను మరచిపోకూడదని పిలుపునిచ్చారు.ఎంఈఓ కొమరం నాగయ్య మాట్లాడుతూ, నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే జ్ఞానప్రదాత గురువేనన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. మండలంలోని జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, మినీ గురుకులం, ఆశ్రమ పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్జీటీలు, సీఆర్పీలు కలిపి మొత్తం 22 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు విజయలక్ష్మి , రామిరెడ్డి, రాంగోపాల్, బాబూరావు, ముత్తయ్య, సీతారాములు, పీడీ వీరన్నతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెమీకోర్ ల్యాబ్స్‌కు ఆరుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** స్థానిక స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక సెమీకోర్ ల్యాబ్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రతిభ కనబరచి ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతు భారతదేశంలో రెండు కేంద్రాలలో సేవలందిస్తున్న సెమీకోర్ ల్యాబ్స్‌లో తమ విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. క్వాల్‌కామ్, ఒన్‌ప్లస్ వంటి దిగజ సంస్థలకు సెమీకండక్టర్, సర్క్యుట్ డిజైన్ వంటి ఆధునిక టెక్నాలజీలతో పాటు సాఫ్ట్‌వేర్ సేవలను అందించే సంస్థలో తమ విద్యార్థులు ఎంబడెడ్ ఇంజనీర్, ఎడ్జ్ ఎ.ఐ ఇంజనీర్ వంటి ఉద్యోగాలు సాధించటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల నుండి 4.5 లక్షల వరకు వార్షిక వేతనంగా అందుతుందని తెలిపారు. శిక్షణాకాలం అనంతరం విద్యార్థుల ప్రతిభను అనుసరించి వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. క్యాంపస్ ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం అర్హత సాధించిన ఆరుగురు విద్యార్థులను సంస్థ ఎంపిక చేసిందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్, ప్లేస్‌మెంట్ శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌క ుమార్ తెలిపారు. 253 మంది విద్యార్థులు పాల్గొనగా ఆన్‌లైన్ అసెస్మెంట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ ద్వారా చివరకు ఆరుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమీకోర్ ల్యాబ్స్ సీనియర్ హెచ్.ఆర్. పి. నరేంద్రతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత జాబితా పేరుతో పేదల భూములు లాక్కునే కుట్రను అడ్డుకోవాలి




**నేరెడ్ మెట్,సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** 22ఏ నిషేధిత జాబితా పేరుతో పేదలు, మధ్య తరగతి ప్రజల సొంత భూములను హస్తగతం చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. బాధితుల భూ హక్కులను పరిరక్షించడంతో పాటు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ మహాధర్నాకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 22ఏ జాబితాలో భూములు చేరడంతో ఏళ్ల తరబడి హక్కులు, రిజిస్ట్రేషన్లు, లావాదేవీలకు దూరమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాధర్నాకు మద్దతుగా వినాయక్‌నగర్ నుంచి మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత ప్రజలకు అండగా నిలుస్తామని, భూ హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే మరింత ఉధృతంగా పోరాటం కొనసాగిస్తామని మేడ్చల్–మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

# మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నేరెడ్ మెట్ , సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఎవరెస్ట్, కలాం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల హిందీ అధ్యాపకులు డా. జగన్ సమన్వయకర్తగా వ్యవహరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు బుచ్చన్న, లయన్ రఘు, లయన్ వీరస్వామి, లయన్ రవీందర్, కలాం ఫౌండేషన్ కార్యదర్శి లయన్ వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులందరినీ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలతో కూడిన జ్ఞాపికలను అందజేశారు.గౌరవ అతిథిగా పాల్గొన్న విశ్రాంత ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తన స్వీయ కవితల ద్వారా గురువుల గొప్పతనాన్ని వివరించి, విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.కార్యక్రమంలో లయన్ రఘు, లయన్ వీరస్వామి తమ జన్మదిన వేడుకలను అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమాజ సేవలో ముందుండే లయన్స్ క్లబ్, కలాం ఫౌండేషన్ సంస్థలు ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు అన్నారు.అధ్యాపకులు, అతిథులు, విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, గురువుల సేవలను స్మరించుకుంటూ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు, అతిథులు, విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగడంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

- కొల్తూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా సన్మానం



**శామీర్ పేట,సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జినోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి వంటి సత్ప్రవర్తనను పెంపొందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో రాణించాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# తబిత ఆశ్రమంలో చదువుకున్న బాలికకు ఎంబీబీఎస్ సీటు ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని/ పెద్దపల్లి, సెప్టెంబర్ 5 ,నేటి శుభోదయ :** ఆశ్రమ సంరక్షణలో పెరిగి.. ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిగా అడుగుపెడుతోంది సంధ్య. పెద్దపల్లి జిల్లా తబిత ఆశ్రమంలో ఒకటో తరగతి నుంచి విద్యాభ్యాసం కొనసాగించిన వి. సంధ్య తన ప్రతిభ, పట్టుదలతో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఇంటర్‌లో 955 మార్కులు సాధించిన ఆమె వైద్యురాలు కావాలనే లక్ష్యంతో నీట్‌కు సిద్ధమైంది. ఆన్‌లైన్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని నీట్‌లో ప్రతిభ కనబరిచి భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు దక్కించుకుంది.సంధ్య వైద్య విద్య లక్ష్యాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆమెకు ప్రత్యేక ప్రోత్సాహం అందించారు. నీట్ ఆన్‌లైన్ కోచింగ్‌కు ఏర్పాట్లు చేయడంతోపాటు చదువుకు అవసరమైన సహకారం అందించారు. తబిత ఆశ్రమంలో ఉంటూనే కోచింగ్ తీసుకున్న సంధ్య క్రమశిక్షణతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. ఆమె విజయంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.చిన్ననాటి నుంచి ఆశ్రమ సంరక్షణలో విద్యాభ్యాసం కొనసాగిస్తూ వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. సంధ్య ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసే వరకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని తెలిపారు. ఆమె విజయాన్ని తబిత ఆశ్రమంలోని ఇతర బాలబాలికలు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.ప్రతిభ ఉన్న విద్యార్థులకు సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందితే వారు తమ పరిస్థితులను అధిగమించి ఉన్నత శిఖరాలను చేరుకోగలరని కలెక్టర్ పేర్కొన్నారు. సంధ్య సాధించిన విజయం తబిత ఆశ్రమంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులకు ఘన సన్మానం






**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాయపాలెం ప్రభుత్వ పాఠశాలలో గురువులను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాండ రాంప్రసాద్ గురుస్వామి మాట్లాడుతూ గవర్నమెంట్ ఉద్యోగిగా పనిచేసిన తను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివానని వారు నేర్పిన విద్య బుద్ధులు ఈరోజుకి నా జీవితము సార్థకత చేశాయని మీరు కూడా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర ఆర్గనైజర్ పగడాల కిషోర్ మాట్లాడుతూ తమ యొక్క కుటుంబంలోని తాతల తండ్రుల వద్ద నుండి ఈరోజు వరకు తన బంధువులు సైతం పాఠశాలలో చదువుతూ ప్రభుత్వ పాఠశాలలో టీచర్లుగా పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని పిల్లలు క్రమశిక్షణ చదువు సంస్కారం కేవలం ప్రభుత్వ పాఠశాల లోనే లభిస్తాయని అవి నేర్పిన గురువులను సన్మానించుకోవడం నా జీవితం ధన్యమని తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మహిళా జిల్లా అధ్యక్షు యాస దీప, కార్యదర్శి చండీప్రియ, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు బజ్జూరి రమణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో ఎయిర్‌టెల్ టవర్, ఇంటి జప్తు






**నేరెడ్ మెట్ , సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** సర్దార్ పటేల్‌నగర్ 6వ వీధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ సెల్‌టవర్‌కు వ్యతిరేకంగా కాలనీవాసులు చేసిన న్యాయ పోరాటం ఫలించింది. హైకోర్టు ఆదేశాల మేరకు జీహెచ్‌ఎంసీ అధికారులు శుక్రవారం టవర్‌తో పాటు సంబంధిత ఇంటిని జప్తు చేశారు.గత ఐదు నెలలుగా సెల్‌టవర్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కాలనీవాసులు అధికారులను కోరుతూ వస్తున్నారు. మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్, జీహెచ్‌ఎంసీ, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లారు. ఫిర్యాదుల నేపథ్యంలో విద్యుత్ శాఖ పది రోజుల క్రితం టవర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేసింది.అయితే నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేయాలని కోరుతూ కాలనీవాసులు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం సెప్టెంబర్ 2న టవర్‌తో పాటు సంబంధిత ఇంటిని జప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ తీర్పు ప్రతిని కాలనీవాసులు జీహెచ్‌ఎంసీ డీసీ, ఏసీపీకి అందజేసి వెంటనే అమలు చేయాలని కోరారు. దీంతో అధికారులు స్పందించి టవర్, ఇంటిని జప్తు చేశారు.ఈ సందర్భంగా జగదీశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కాలనీవాసులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముసాయిదా ఓటరు జాబితా లోని ఓటర్లందరూ తుది జాబితా లో వుండే లక్ష్యంగా చర్యలు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- **1,75,858 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు**
- **ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం**






**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ముసాయిదా ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇఆర్ఓ లతో కలిసి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసుల జారీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు, మ్యాపింగ్ లేని, అనామాలీస్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందని, ఇందులో 1,75,858 మంది మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీచేయనుండగా, ఇప్పటివరకు 1,75,841 నోటీసులు జనరేట్ చేసి, 1,32,817 మందికి నోటీసులు అందజేశామన్నారు. నోటీసుల ప్రకారం 14,680 మంది ఓటర్ల హియరింగ్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు.

**- నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి**

నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పేర్ల అసంబద్ధత వున్న వారు ధృవీకరణలు సమర్పించకున్న, సంబంధిత బూత్ లెవల్ అధికారులు పంచనామా చేసి ధృవీకరిస్తారన్నారు.

**- అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు**

ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజకవర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫోటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తుది జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎం.రమేష్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఐ(ఎం) ప్రతినిధి డి.తిరుపతి రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ : సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.స్వామి



**మంథని, సెప్టెంబర్ -05, నేటి శుభోదయ :** మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు / హిస్టరీ షీటర్లకు శనివారం మంథని పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు.వినాయక చవితి పండుగ సందర్భంగా నేరాలు, విరోధాలు, బలవంతపు చందా వసూళ్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులు ఏర్పరచడం వంటి పనులు చేయవద్దని కఠినంగా హెచ్చరించడం జరిగింది. స్టేషన్ పరిధి విడిచి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద సమాచారం వెంటనే తెలపాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ బందోబస్తు నిమిత్తం బీట్ చెకింగ్, నైట్ రౌండ్స్, ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రజలు పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని,ఏదైనా సమస్య ఉంటే మంథని పోలీసులనుసంప్రదించాలి.

# ఐటిడిఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డిఎస్.నాగేశ్వరరావు

**ఏన్కూర్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** సెప్టెంబర్ ఐదు గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ భద్రాచలం గిరిజన భవన్ లో శనివారం జరిగిన ఉపాధ్యాయ సన్మానోత్సవ కార్యక్రమంలో ఏన్కూర్ మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పని చేస్తున్న డిఎస్.నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చందన సర్వే,ఏపీవో డేవిడ్ రాజ్, ఖమ్మం ఏసిఎంఓ ఎల్. రాములు చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి ఏడు 1994న గిరిజన సంక్షేమ శాఖలో మొదటి నియామకం పొంది ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బయ్యారం మండలం ఇర్సులాపురం, సింగరేణి మండలం రేలకాయలపల్లి, ఏన్కూరు మండలం మూలపోచారం పాఠశాలల్లో పనిచేస్తూ 32 సంవత్సరాలు పూర్తి చేసుకున్నానని గిరిజన మన్య ప్రాంతంలో గిరిజన విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించడంలో కృషి చేస్తూ, విద్యార్థుల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ,భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం నాకు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నేను బోధించే సబ్జెక్టులలో ఇప్పటివరకు నూటికి నూరు శాతం ఫలితాలు సాధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం వారిచే, డిప్యూటీ డైరెక్టర్ భద్రాచలం, ఖమ్మం వారిచే సన్మానాలు, ప్రశంసలు పొందటం వలన నాపై మరింత బాధ్యతను పెంచిందని



పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాలుగో తరగతి ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, విద్యార్థిని,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరుణ్



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్ ఎంపికయ్యారు. గురుపూజోత్సవం సందర్భంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, డీఈవో సదానందం చేతుల మీదుగా మెమెంటో, ప్రతిభా పురస్కారం అందుకున్నారు. 28 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న సేవను పురస్కరించుకొని ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, ఎంఈఓ సలాది రామారావు, వైరా డివిజన్ అధ్యక్షుడు బోడేపూడి కిరణ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులు - చట్టాలపై అవగాహన అవసరం

- **సుల్తానాబాద్‌లో మహిళా సాధికారత సదస్సు**
- **జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ**
- **జెండర్ స్పెషలిస్ట్ భూపల్లి సంస్కృతి**

**మంథని / పెద్దపల్లి, సెప్టెంబర్- 05, నేటి శుభోదయ :** మహిళల హక్కులు, భద్రత, సమగ్ర వికాసం సాధించినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందని, మహిళా సాధికారత అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాక ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ పేర్కొన్నారు. స్థానిక సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మరియు జెండర్ స్పెషలిస్ట్ భూపల్లి సంస్కృతి హాజరై ప్రసంగించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు,పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సమాజంలో ఇంకా కొనసాగుతున్న లింగ వివక్షను వీడి, ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా మహిళలు తమ హక్కులను రక్షించుకోవచ్చని తెలిపారు. ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు — 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 181 (ఉమెన్ హెల్ప్ లైన్), 112 (ఎమర్జెన్సీ రెస్పాన్స్), 14567 (సీనియర్ సిటిజన్స్), 155326 ల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు.మహిళల ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వక్తలు సూచించారు.గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు అందించే హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను,ఋతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రతను వివరించారు. నవజాత శిశువులకు ముర్రుపాలు పట్టడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, "పోషణ మాస ఉత్సవాల" ముఖ్య ఉద్దేశాన్ని సభకు విశదీకరించారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతమై అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు ఏ పీ ఎం నరసమ్మ, కనకయ్య, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సి సి) శ్రీధర్, అరుణ, అనసూర్య, జ్యోతిలతో పాటు మండల సమాఖ్య ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# నెల రోజులకే పగుళ్లు!

- **ఖాన్‌సాయిపేటలో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్లపై ఆరోపణలు**



**మంథని, సెప్టెంబర్- 05, నేటి శుభోదయ :** మంథని మండలం ఖాన్సాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లపై నాణ్యతపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణం పూర్తయి నెల రోజులు కూడా గడవక ముందే రెండు సీసీ రోడ్లు పగుళ్లు బారడంతో పనుల నాణ్యతపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సీసీ రోడ్డుకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు సమాచారం. అయితే నాసిరకమైన మెటీరియల్ వినియోగం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే రోడ్లు ఇలా పగుళ్లు బారుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**తీర్మానం చేసిన చోట కాకుండా మరోచోట నిర్మాణం?**

గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం ప్రకారం ఎస్సీ కాలనీ నుంచి పోచమ్మ గుడి, స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా అవసరం లేని ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టారని బిఆర్ఎస్ ఖాన్సాయిపేట గ్రామశాఖ అధ్యక్షుడు కుడుదుల వెంకటేష్ ఆరోపించారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్యాలయం, పాఠశాల ముందు ఇప్పటికే ఉన్న సీసీ రోడ్డుపైనే మళ్లీ సీసీ రోడ్డు వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**ఇంజనీర్ పర్యవేక్షణ ఏది?**

నిర్మాణ సమయంలో సంబంధిత ఇంజనీర్ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించలేదని, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే పనులు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయని వెంకటేష్ తెలిపారు. పనుల నాణ్యత, అంచనాలు, ఉపయోగించిన మెటీరియల్, నిర్మాణ విధానంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.నెల రోజులకే పగుళ్లు బారిన సీసీ రోడ్లనుసంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టినట్లు తేలితే బాధ్యులైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కుడుదుల వెంకటేష్ కోరారు.

# నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు అండగా బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి

- **గ్రామస్తులతో కలిసి సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లిన జయపాల్ రెడ్డి**
- **ముంపు గ్రామంగా ప్రకటించేంత వరకూ, అండగా నిలుస్తామని భరోసా**

**కరీంనగర్, సెప్టెంబర్ 5 , నేటి శుభోదయ :** నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి అండగా నిలిచారు. కరీంనగర్ లో నిర్వహించిన యువ గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ హాజరయ్యారు. నగరంలోని త్రిదా హోటల్లో కేటీఆర్ ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులను ఆయన కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. ముంపు గ్రామ బాధితుల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపూర్ గ్రామస్తుల సమస్యలను సమూలంగా వివరించారు. కాగా సానుకూలంగా స్పందించిన కేటీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ముంపుగ్రామంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నారాయణ పూర్ గ్రామస్తులకు అండగా నిలుస్తానని... జయపాల్ రెడ్డి భరోసా కల్పించారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం ముంపుగ్రామ బాధితులకు బోజన వసతి కల్పించారు.





# మదర్ థెరిసా సేవలు చిరస్మరణీయం

- ఫాతిమా నగర్‌లో మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



**హన్మకొండ, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ :** మదర్ థెరిసా వర్ధంతిని పురస్కరించుకుని ఫాతిమా నగర్‌లోని మదర్ థెరిసా విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మదర్ థెరిసాకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం లోని పేదలు, నిరుపేదలు, అనాథలు, నిరాశ్రయులు, అభాగ్యుల కోసం మదర్ థెరిసా చేసిన సేవలు చిర స్మరణీయమని అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా మానవ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆమె సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.మదర్ థెరిసా చూపిన మానవతా మార్గం లో ప్రతి ఒక్కరూ పయనిం చాలని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మదర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా సేవలను పలువురు స్మరించుకున్నా రు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురుభక్తి: చిన్ననాటి ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**పినపాక, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన చిన్ననాటి తెలుగు ఉపాధ్యాయుడు ఎర్రప్రగడ రామ్మూర్తి ఇంటికి వెళ్లి, ఆయన పాదాలకు నమస్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారు తన జీవితంలో క్రమశిక్షణ, విలువలు నేర్పిన గురువులను ఎప్పటికీ మరచిపోనని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఎర్రప్రగడ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రజాప్రతినిధి హోదాలో ఉన్నా పాయం వెంకటేశ్వర్లు తన్ను గుర్తుంచుకుని స్వయంగా ఇంటికి వచ్చి గౌరవించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గురుశిష్యుల ప్రేమానుబంధానికి అద్దం పట్టిన ఈ ఘటన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

# ఏడు శనివారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రతం ఘన ముగింపు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** వీరశైవ లింగాయత్ సమాజ రాష్ట్ర యువజన నాయకులు శివశ్రీ గంధం సౌమ్య శ్రవణ్ కుమార్ గారు గంధం అమరావతి వారి స్వగృహంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఏడు శనివారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రతాన్ని విజయవంతంగా పూర్తిచేసుకుని, నేడు వ్రత ముగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హోమ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.వ్రత ముగింపు కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ సమాజానికి చెందిన రాష్ట్ర నాయకులు కోట గుండప్ప, ఆలూరి ఈశ్వర్ ప్రసాద్, శెట్టి విజయకుమార్, సిద్ధిర్ కేరి సతీష్, కూకట్పల్లి సమాజం అధ్యక్షులు అలిభద్రన్న, విజలింగం,సంగా రెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం మాజీ అధ్యక్షులు ప్రసాద్ మధు శేఖర్,అన్మిశెట్టి జయప్రకాశ్,రిటైర్డ్ ఎమ్మార్వోల సంఘం మాజీ అధ్యక్షులు యావపురం శివప్రసాద్, యువజన నాయకులు ప్రభు గారి నాగరాజు, చంద్ర శేఖర్, ప్రశాంత్ స్వామి, ఓంకార్ స్వామి, నీలకంఠం, శివరాజ్, వీరుకుమార్, బత్తుల రాజు, విజయరాము తదితరులు ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను శ్రవణ్ కుమార్ దంపతులు ఆత్మీయంగా స్వాగతించగా, భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.ఈ సందర్భంగా అన్మిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు యువతలో ధార్మిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రవణ్ కుమార్ దంపతులు భక్తిశ్రద్ధలతో ఏడు వారాల పాటు వ్రతాన్ని ఆచరించి విజయవంతంగా ముగించడం అభినందనీయమని కొనియాడారు.అనంతరం విచ్చేసిన భక్తులు, అతిథులు శ్రవణ్ కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం ఆహూతులందరినీ ఆకట్టుకోగా, భక్తి భావాలతో నిండిన వాతావరణంలో వ్రత ముగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి.

# బడుగు వర్గాల సంక్షేమంపై మునియప్పతో జల్పల్లి నరేందర్ చర్చలు

- కర్ణాటక సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి ఘన సన్మానం




**శంషాబాద్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జల్పల్లి నరేందర్, కర్ణాటక సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కే.హెచ్. మునియప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మునియప్పను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ భేటీలో కర్ణాటకలో బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రధానంగా చర్చ జరిగింది. సంక్షేమ పథకాల రూపకల్పనతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరే విధానం, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలను ఇరువురు చర్చించినట్లు తెలిపారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక భద్రతతో పాటు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతపై కూడా చర్చించారు. బడుగు, బలహీన వర్గాల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని ఇరువురు పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధన దిశగా మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని జల్పల్లి నరేందర్ తెలిపారు.

# 46వ డివిజన్లో కుట్టుమిషన్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

- 46వ డివిజన్లో కుట్టుమిషన్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ
- స్థానిక జుబ్లీ క్లబ్‌లో 38 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ
- మహిళా సాధికారతతోనే సమాజ వికాసం అన్న మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ





**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఖమ్మం డివిజన్ పరిధిలో మహిళల ఆర్థిక స్వావలంబన మరియు సాధికారత లక్ష్యంగా మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రత్యేక చొరవతో, సత్యమార్గం ఎన్ జిఓ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న 38 మంది మహిళలకు స్థానిక జుబ్లీ క్లబ్ వేదికగా సర్టిఫికెట్లు పంపిణీ చేసే కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీల వంటి భౌతిక అభివృద్ధి మాత్రమే కాకుండా, ప్రతి ఇల్లూ ఆర్థికంగా స్థిరపడాలనే సంకల్పంతో ఈ ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆనందంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం" ద్వారా, ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అర్హులైన పేద మహిళలందరికీ ఉచితంగా కుట్టు మిషన్లు అందేలా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని మహిళలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సత్యమార్గం ఎన్ జిఓ వ్యవస్థాపకురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, వారిని సొంత కాళ్లపై నిలబెట్టేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, ఈ బ్యాచ్ మహిళలు ఎంతో క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకున్నారని అభినందించారు.ఈ సర్టిఫికెట్ల పంపిణీ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ రాజీ పాల్గొని మాట్లాడారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో డివిజన్ పరిధిలో మరిన్ని ఉపాధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మె రామకృష్ణ, రమేష్, మణికంఠ, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలను అభినందించారు. అనంతరం శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న 38 మంది మహిళలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు, సత్యమార్గం ఎన్ జిఓ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు

- రౌడీషీటర్లపై నిరంతరం నిఘా
- వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రతి మండపం వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు.విగ్రహాల ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి వాటిపై నిఘా ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు, పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, గణేష్ మండపాల నిర్వాహకులతో వేరువేరుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.రౌడీషీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలు, వారి పరిచయాలు, వివాదాలకు సంబంధించిన అంశాలపై స్థానిక పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పండుగలు, ఉత్సవాలు, ముఖ్యమైన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా కక్షిదారులకు అవగాహన : అడిషనల్ డీసీపీ

**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఈ నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని అడిషనల్ డీసీపీ రామానుజం అధికారులను ఆదేశించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, టెక్నీకల్ టీమ్ తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్న కేసులను గుర్తించాలని సూచించారు. సంబంధిత కక్షిదారులను సంప్రదించి, జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. కేసుల పరిష్కారంలో పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కక్షిదారుల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నచిన్న వివాదాలు, రాజీ పడదగిన కేసులు సత్వరమే పరిష్కారమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం అందుతుందని అడిషనల్ డీసీపీ పేర్కొన్నారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# తొక్కించిన 385 బుల్లెట్ సైలెన్సర్స్ వేలం : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
రోడ్ రోలర్ తో తొక్కించిన 385 బుల్లెట్ సైలెన్సర్స్ ని ఆగస్టు 7 న పోలీస్ హెడ్ క్వాటర్స్ లో గల పోలీస్ శిక్షణ కేంద్రంలో పాత ఇనుప దుకాణదారులకు వేలం పాట నిర్వహించి అప్పగించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లలో నిబంధనలు విరుద్ధంగా బుల్లెట్ వాహనాలకు అమర్చి నడుపుతున్న సుమారు 385 బుల్లెట్ సైలెన్సర్లను సీజ్ చేసి తొలగించడం జరిగిందని, నిబంధనలు ప్రకారం సోమవారం రోజున ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రం నందు రోడ్ రోలర్ తో తొక్కించి, అనంతరం సైలెన్సర్స్ ని వేలం పాట నిర్వహించి పాత ఇనుప దుకాణదారులకు అప్పగించడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన వ్యాపారులు వేలం పాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

# కారు ఢీకొని మహిళ మృతి

- **శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అప్రోచ్ రోడ్డుపై ప్రమాదం**



**శంషాబాద్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అప్రోచ్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఆర్‌ఓబీ యూటర్న్ సమీపంలో శనివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై వెనుక కూర్చొని ప్రయాణిస్తున్న పుల్లమోని రాధిక (33) ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయింది. పోలీసుల వివరాల ప్రకారం.. టీఎస్07 హెచ్ఎక్స్0918 నంబర్ గల ద్విచక్ర వాహనంపై రాధిక పిలియన్ రైడర్‌గా వెళ్తుండగా, అదే మార్గంలో వెనుక నుంచి వచ్చిన టీజీ07 ఎక్స్8636 నంబర్ గల కారు బైక్‌ను ఢీకొట్టింది. కారు డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు స్థానికులు అంటున్నారు, కారు ఢీకొనడంతో రాధిక రోడ్డుపై పడిపోయి తల, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు విచారణ చేపట్టారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయి, ఎమ్మెల్యే!

- **ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఘాటు వ్యాఖ్యలు**
- **లింగరావుపల్లి,రామకృష్ణాపురంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు**



**తలకొండపల్లి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం, లింగరావుపల్లి గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.హనుమాన్ దేవాలయంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఐదు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం,ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణం పూర్తయిన ఐదు ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు,HMDA నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న UGD, CC రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే ఫైర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ప్రతిపక్షాలపై ఘాటుగా స్పందించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతుంటే చూసి ఓర్వలేక కొందరు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని, అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు.గతంలో అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించిన వారు ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తామని పేర్కొన్నారు.అనంతరం రేషన్ కార్డుల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గంట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘు రాములు, తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో సీతారావమ్మ, మాజీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, చర్ల వెంకట్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రమేష్ యాదవ్, చెన్నకేశవులు, నరసింహారెడ్డి, డేవిడ్, జుట్టు తిరుపతి, అజిజ్, ఆరిఫ్,ప్రభాకర్, పవన్, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**ఏన్కూర్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులందరూ ఒకరోజు ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వెంకట సాయి మాట్లాడుతూ..... విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని విద్యతో పాటు మానవ విలువలు, క్రమశిక్షణ , సమాజ బాధ్యత , ఆత్మవిశ్వాసానికి ఉపయోగించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తుకు స్ఫూర్తి అని తెలిపారు. పాఠశాలలో టీచర్ డే వేడుకలు అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏడిఏపిటి ప్లాట్ ఫామ్ పై వచ్చిన తొలి ఎస్.యు.వి




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** కార్ల మార్కెట్లోకి ఎంజి హెక్టర్ టోమహాక్ ఎస్ యూవీ వచ్చింది. శనివారం సికింద్రాబాద్ రాణిగంజ్లో ని విబ్రాంత్ ఎంజి షోరూమ్లో రిటైర్డ్ ఎయిర్ వైస్ మార్షల్ డికె అవస్థి విబ్రంత్ ఎంజి మానేజింగ్ డైరెక్టర్ బషీరుద్దీన్ బాబు ఖాన్, సిరాజ్ బాబు ఖాన్లతో కలిసి దీనిని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా డికె అవస్థ మాట్లాడుతూ... దేశంలోనే తొలి మల్టీ న్యూ ఎనర్జీ వెహికల్ అడ్వాన్స్ డ్రైవ్ ఆర్కిటెక్చర్ ప్లాట్ ఫామ్ టెక్నాలజీ (ఏడిఏపిటి) తో జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటర్ ఇండియా రూపొందించిన ఈ హెక్టర్ టోమహాక్ తొలి ఎస్ యూవి కావడం విశేషమని కొనియాడారు. అనంతరం బషీరుద్దీన్ బాబు ఖాన్ మాట్లాడుతూ....ధర వేరియంట్ల గురించి వివరించగా సిరాజ్ బాబు ఖాన్ వాహనం యొక్క ఫీచర్ల గురించి వివరించారు.

# అల్లికోల్ తండాలో రైతు మృతి

- **చెట్టుకు వేలాడుతున్న మృతదేహం గుర్తింపు.. కేసు నమోదు**



**శంషాబాద్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :**
శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్లికోల్ తండాలో ఓ రైతు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. తండాకు చెందిన కేతావత్ తుక్య (43) మృతదేహం జనచైతన్య వెంచర్ సమీపంలోని చెట్టుకు వేలాడుతున్న స్థితిలో కనిపించింది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. తుక్యకు మద్యం సేవించే అలవాటు ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 3 రాత్రి మద్యం సేవించిన అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి ఆలస్యమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. మరుసటి రోజు ఉదయం స్థానికుల ద్వారా తుక్య మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చెట్టుకు వేలాడుతున్న అతని మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తుక్య మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మట్టి విగ్రహాలనే పూజిద్దాం

- **ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నివారించాలి: పురోహితుడు వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాలను నివారించి, మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని పురోహితుడు పందిళ్లపల్లి వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు.పీఓపీ విగ్రహాలు నీటిలో సులభంగా కరగకపోవడంతో నదులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉందన్నారు. నీటి వనరులు కలుషితమై ప్రజారోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు.మట్టి విగ్రహాలు సహజంగా నీటిలో కలిసిపోవడంతో పర్యావరణానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి గణపతి విగ్రహాలనే పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.పర్యావరణ శాఖ అధికారులు స్పందించి పీఓపీ విగ్రహాల తయారీ, వినియోగాన్ని నియంత్రించాలని వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

## మాదాయపల్లి బీటీ రోడ్డు పనులు ఎప్పుడు చేస్తారు?

- **శిలాఫలకం వేసి మూడేళ్లు.. రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు**
- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై పార్టీలకు అతీతంగా నాయకుల నిరసన**
- **పనులు ప్రారంభించకపోతే మాదాయపల్లి గేటు వద్ద భారీ ధర్నా: నాయకుల హెచ్చరిక!**



**తలకొండపల్లి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం మాదాయపల్లి నుంచి మిడ్జిల్ మెయిన్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శిలాఫలకం ఏర్పాటు చేయగా, అప్పటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పనులను ప్రారంభించారు. కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకుని రోడ్డు పక్కన సైడ్ వాల్స్ నిర్మించినప్పటికీ.. ప్రధానంగా చేపట్టాల్సిన బీటీ పనులు మాత్రం పూర్తికాకపోవడం విమర్శలకు తావిస్తోంది.మూడేళ్లు గడిచినా.. పనులు ముందుకు సాగని వైనం రోడ్డు పనులు పూర్తిచేయాలని గ్రామస్తులు పలుమార్లు కాంట్రాక్టర్‌ను కోరినప్పటికీ.. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం ముందడుగు పడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రోడ్డు అధ్వానంగా మారి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా ఈ మార్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదానికి గురై చేతులు తీవ్రంగా దెబ్బతిన్న ఘటనను వారు గుర్తుచేశారు. ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.పార్టీలకు అతీతంగా మట్టి పోసి రోడ్డు చదును కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిరసనగా వెల్జాల్ గ్రామ కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ నాయకులు పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి వచ్చారు. శనివారం రోడ్డుపై మట్టి పోయించి డోజర్ సహాయంతో చదును చేయించారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు పూర్తికాక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పనులు ప్రారంభించకపోతే భారీ ధర్నా ఇప్పటికైనా కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలోనే మాదాయపల్లి గేటు వద్ద భారీ ఎత్తున ధర్నా చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా రోడ్డు పనులను మధ్యలో నిలిపివేయడం సరికాదని, అధికారులు వెంటనే స్పందించి పనులు పూర్తి చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏ. భగవాన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్‌యాదవ్, బి. నర్సింలు, ఏ. శ్రీనివాస్‌గౌడ్, అజీజ్, టి. కృష్ణయ్యగౌడ్, ఆరిఫ్, టి. భాస్కర్, టి. కృష్ణారెడ్డి, పులిజాల విష్ణు, బయ్య వెంకటేష్, ఆర్. సాయికిరణ్, బీజేపీ,నాయకులు టి. రాఘవేందర్‌గౌడ్ (గట్టు), టీఆర్ఎస్ నాయకులు వి. సాయి, పులిజాల సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు







**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీల్లో భాగంగా శనివారం క్యూర్ మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ఆసుపత్రి రిజిస్ట్రేషన్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ అర్హత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ క్రింది అంశాలను స్పష్టం చేశారు. బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ: ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనల ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, పారవేయాలని, బోర్డుల ప్రదర్శన: రోగుల సౌకర్యార్థం డాక్టర్ల సమయపాలన, చికిత్స రుసుము వివరాల చార్టులు అందరికీ కనిపించేలా తప్పనిసరిగా డిస్ప్లే చేయాలని, చట్ట నిబంధనలు: ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి నిబంధనలను నూటికి నూరు శాతం పాటించి, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని,ఈ తనిఖీ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ రామారావు, కార్యాలయ ఓఎస్ సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజేంద్ర, క్యూర్ హాస్పిటల్ ప్రతినిధులు డా. రామకృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్టైమ్‌స్పార్క్‌రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో గురుపూజోత్సవం





**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** స్థానిక శ్రీనగర్ రెజోనెన్స్ స్కూల్ లో ప్రముఖ తత్వవేత్త, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డేని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్ధంగా నిర్వర్తించాలనీ మరియు ప్రతీ విద్యార్ధి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్ధలతో మెలగాలని ఆయన ఈ సంధర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశాభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడానికి మా అనుభవజ్ఞులైన ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా స్కూల్ యాజమాన్యం చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వ వేత్తగా పేరుపొంది భారత ప్రధమ పౌరుడిగా సేవలందించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడంటూ, జ్ఞాన సమ్రాజ్య నిర్మాతలైనా ఉపాధ్యాయులందరికి అభినందలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శీనగర్ యాజమాన్యం, విద్యార్థులు టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎంతో గౌరవంతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తి పట్ల అభిమానాన్ని చాటి ఉపాధ్యాయ బృందాన్ని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో "విద్యార్థి యువ పోరుబాట" కార్యక్రమం

**గడ్డి అన్నారం, సెప్టెంబర్, 5, నేటి శుభోదయ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన వైఫల్యాలను, యువతకు ఇచ్చిన 420 హామీల అమలులో జరిగిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో "విద్యార్థి, యువ పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని వీవీ నగర్ బస్‌స్టాప్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారి వరకు నిరుద్యోగ యువకులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, సాగర్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బిచ్చేనేపల్లి వెంకటేశ్వరరావు,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, శైలజ, విజయ, గండిసన్ని యాదవ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మహా దీక్షలో పాల్గొన్న హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




**హయత్ నగర్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** రైతులు, ప్లాట్ యజమానులు మరియు భూ యజమానుల హక్కుల పరిరక్షణ కోసం 22–A భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా దీక్షలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.హైదరాబాద్‌లోని ధర్నా చౌక్, ఇందిరా పార్క్ వేదికగా నిర్వహించిన ఈ మహా దీక్షలో 22–A నిషేధిత జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ప్లాట్ యజమానులు మరియు భూ యజమానుల సమస్యలపై గళమెత్తారు.అర్హత ఉన్న భూములను 22–A జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల భూములు, హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 22–A సమస్య పరిష్కారం అయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని అన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు





**మంథని, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు దొబ్బల చంద్రయ్య కుటుంబానికి చెందిన దొబ్బల శారద కు ఇందిరమ్మ ఇల్లు ను కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని నిరుపేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి ఎన్నో నిధులు తీసుకువస్తున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి రాత్రింబవళ్ళు కష్టపడుతున్నారని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడ కూడా ఒక్క రూపాయి లంచం ఇవ్వకూడదని మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే క్యాంప్ కార్యాలయంలో గాని నేరుగా నాకు ఫోన్ చేసి కూడా సంప్రదించవచ్చని ప్రసాద్ అన్నారు. ప్రజలందరూ చెప్పుడు మాటలు వినొద్దని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అండగా ప్రతి ఒక్కరు నిలబడాలని రానున్న రోజులలో మరింత అభివృద్ధితో మంథని దుసుకెళ్తుంది అన్నారు.దుద్దిళ్ల సోదరులు ఈ మంథని ప్రాంత ప్రజలందరికి అపద సమయంలో ఎల్లప్పుడూ అందుకుంటున్నారని హాస్పిటల్ విషయంలో గానీ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తెల్లరేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్ల,200 యూనిట్ల విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ,2 లక్షల రుణమాఫీ రానున్న రోజుల్లో మరిన్ని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి కుటుంబ సభ్యులు అడుగు పెట్టి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నెబోయిన ఓదెలు,సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, ఉప సర్పంచ్ ఆకుల ప్రత్యూష సాయి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, సీనియర్ నాయకులు మెండే రాజయ్య, నల్లి లక్ష్మణ్, యూత్ నాయకులు లక్కం రమేష్, ఆకుల రంజిత్, ఆకుల నవీన్,ఇసంపెల్లి మహేందర్,సుతారి సాది, దాడి ఓదెలు, గుంటుకు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు 'సంఘమిత్ర' వారధి









**హన్మకొండ, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** పోలీస్–ప్రజల భాగస్వా మ్యంతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం గా 'సంఘమిత్ర' కార్యక్ర మాన్ని శనివారం హన్మ కొండలోని కాళోజీ కళా క్షేత్రంలో ఘనంగా ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు గ్రామ దీపికలు మెప్మా సభ్యుల భాగస్వా మ్యంతో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అన ర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించను న్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎస్. శ్వేత మాట్లాడుతూ.. ప్రతి ఎస్ హెచ్ జి సభ్యురాలు 'సంఘమిత్ర'గా పనిచేసి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలని పిలుపునిచ్చా రు. డ్రగ్స్ విక్రయం, విని యోగం, సరఫరాపై సమా చారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు తగిన రివార్డు అందిస్తామని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని దూరం చేయకుండా కౌన్సె లింగ్, వైద్య సహాయం, కుటుంబ సహకారం అందించాలని సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ.. డ్రగ్స్ సమస్య పోలీసులకే పరి మితం కాదని, సమాజం మొత్తం కలిసికట్టుగా ఎదుర్కోవాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలిగి వారి సమస్యలను తెలుసు కోవాలని సూచించారు.ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఎస్ హెచ్ జి సభ్యుడు డ్రగ్స్ నిర్మూలనలో సైనికుడిలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో డ్రగ్స్ అవేర్‌నెస్ స్కిట్, ప్రత్యేక వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. వెయ్యికి పైగా మహిళా సంఘాల సభ్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. "ప్రతి తల్లి చైతన్యవంతమైతే – ప్రతి కుటుంబం సురక్షితం.. ప్రతి కుటుంబం చైతన్యవంతమై తే – డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం" అనే సందేశంతో సంఘమిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఇశ్రితాబాద్ సాయిబాబా మందిర 9వ వార్షికోత్సవం

- మందిరం అధ్యక్షులు కోడూరు లక్ష్మీ రాములు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** శనివారం నాడు సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామంలోని సాయిబాబా మందిర ఆలయ అధ్యక్షుని కోడూరు లక్షి రాములు ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం నాడు ఉదయం పల్లకి సేవ, మధ్యాహ్నం హారతి, అనంతరం గత 8 సంవత్సరాలుగా వార్షికోత్సవం నాడు పెద్ద నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇశ్రితాబాద్ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్, ఆలయ పంతులు మంజునాథ్, జి.రాములు, రామతీర్థం, బి. రాములు, నర్సింలు, పాండు, కంది మల్లేశం, కోడూరు కృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# "గురుదక్షిణ" గొప్ప ఆలోచన

- తెలుగు యూనివర్సిటీలో భిన్నంగా గురుపూజోత్సవం
- రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు







**హైదరాబాద్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో గురుపూజోత్సవ వేడుకలు వినూత్నంగా నిర్వహించారు. అంజిబాబు ఫౌండేషన్ సహకారంతో జర్నలిజం విద్యార్థులు రూపొందించిన "గురుదక్షిణ" కవితా సంకలనాన్ని గురువులకు అంకితం చేస్తూ ఆవిష్కరించారు.పుస్తకాన్ని ఆవిష్కరించిన రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ, కేవలం వారం రోజుల్లోనే చక్కటి కవితలతో, అందమైన రూపకల్పనతో పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని మంచి పుస్తకాలను రూపొందించాలని ఆకాంక్షించారు. సంపాదకులు కొండూరి కోటి బాబు, ఎస్. కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబులను అభినందించారు.గురువుల గొప్పతనాన్ని చాటేలా ఈ సంకలనం ఉందని పేర్కొన్న ఆయన, జీవితంలో ప్రతి ఒక్కరి నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటామని, ప్రతి మనిషి జీవితంలో అనేక మంది గురువులు ఉంటారని అన్నారు. విద్యార్థుల అభిప్రాయాలను వినడంతో పాటు అధ్యాపకులు కూడా విద్యార్థుల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కవితా సంకలనంలో తెలుగు యూనివర్సిటీ విద్యార్థులతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 60 మంది కవులు గురువుల గొప్పతనాన్ని వివరిస్తూ కవితలు అందించారు. అనంతరం విద్యార్థులు తమ అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.అంజిబాబు ఫౌండేషన్‌కు అభినందనలువిద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందించిన "గురుదక్షిణ" కవితా సంకలనానికి ఆర్థిక సహకారం అందించిన అంజిబాబు ఫౌండేషన్ను రిజిస్ట్రార్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈఓ నాగుల అంజిబాబును సూచించారు.త్రిమూర్తుల కృషి అభినందనీయంజర్నలిజం విభాగం సీనియర్ అధ్యాపకురాలు షేక్ హసీనా మాట్లాడుతూ, "గురుదక్షిణ" సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించిన కోటి బాబు, నాగుల అంజిబాబు, కళ్యాణ్ దాస్ కృషి అభినందనీయమన్నారు. మంచి కార్యక్రమాలకు అధ్యాపకుల సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.ప్రధాన సంపాదకుడు కోటి బాబు మాట్లాడుతూ, పుస్తక రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన వీసీ, రిజిస్ట్రార్, జర్నలిజం విభాగాధిపతి, అధ్యాపకులకు, కవులకు కృతజ్ఞతలు తెలిపారు.అంజిబాబు ఫౌండేషన్ సీఈఓ నాగుల అంజిబాబు మాట్లాడుతూ, ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన తొలి కార్యక్రమం గురుపూజోత్సవం రోజున జరగడం ఆనందంగా ఉందన్నారు. తన విద్యాభివృద్ధికి తోడ్పడిన గురువులందరికీ తాను సమర్పించే గురుదక్షిణగా ఈ పుస్తకానికి సహకారం అందించామని తెలిపారు.సంపాదకుడు కళ్యాణ్ దాస్ మాట్లాడుతూ, స్వల్ప వ్యవధిలోనే కవుల నుంచి విశేష స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. గురుపూజోత్సవం రోజే పుస్తకాన్ని ఆవిష్కరించాలనే లక్ష్యంతో కృషి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో సంగీత విభాగం ఆచార్యులు బి. రాధ, ఓ. విజయ్, జర్నలిజం, తెలుగు తదితర విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ఆదివారం | హైదరాబాద్
06 - 09 - 2026
www.netisubhodaya.com


## సీతారాంపూర్‌లో బాలాఆలయం ప్రారంభం..

- స్వామివారి విగ్రహాల తరలింపు




**షాబాద్, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ :** షాబాద్ మండల కేంద్రంలోని సీతారాంపూర్ గ్రామంలో దేవస్థానం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా బాలా ఆలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని స్వామివారి విగ్రహాలను బాలాలయానికి తరలించే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోపుగొండ పావని చెన్నయ్య, ఆలయ ఈఓ శ్రీనివాస్ శర్మ, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం స్వామివారి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో తరలించారు.ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలిదేవస్థానం పునర్నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు, భక్తులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తోపుగొండ పావని చెన్నయ్య మాట్లాడుతూ, సీతారాంపూర్ గ్రామ ప్రజలపై స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆలయ పునర్నిర్మాణం విజయవంతంగా పూర్తయ్యేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.

## 22-A బాధితులకు అండగా ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా




**నాగోల్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు 22-A నిషేధిత జాబితా కారణంగా తమ భూములు, ఆస్తులపై హక్కులు కోల్పోతున్న బాధితులకు అండగా ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి నాగోల్ డివిజన్ నుంచి భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, 22-A బాధితులు హాజరయ్యారు.22-A నిషేధిత జాబితాలో చేర్చిన భూములను వెంటనే ఆ జాబితా నుంచి తొలగించి, బాధితులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా భూములను నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు 22-A నిబంధనల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.బాధితుల సమస్యలను పరిష్కరించే వరకు బీజేపీ పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, 22-A సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ మహా ధర్నా కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, జీఎస్ఐ డివిజన్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సిద్దాల ఐలయ్య, బద్దం బాలకృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, కొండబత్తుల శ్రీనివాస్, సంజీవరెడ్డి, పంగ శ్యామ్, దయాకర్ రెడ్డి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గురువుల సేవలు మరువలేనివి శ్రీనివాస్ యాదవ్

- వెల్జాల్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్‌యాదవ్
- 20 ఏళ్లుగా ఉపాధ్యాయులను సన్మానిస్తూ.. విద్యాభివృద్ధికి చేయూత




**తలకొండపల్లి , సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాసయ ాదవ ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల గురువులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు.20 ఏళ్లుగా గురువులకు గౌరవం గత రెండు దశాబ్దాలుగా వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తూ సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ.. విద్యార్థుల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వసతులు కల్పించేందుకు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు.తరగతి గదులు, భోజనశాలతో పాటు విద్యార్థులకు అవసరమైన పలు మౌలిక సదుపాయాలను కల్పించి పాఠశాలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు కృషి చేశారని చెప్పారు.ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితేనే పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, సర్పంచ్ వారనాసి రాములమ్మ, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి , నాయకులు వారనాసి వెంకటేష్, శివ విజయ్‌కుమార్, మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహెమాన్, పంచాయతీ కార్యదర్శి వాజిద్, మస్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమం.. రైతులకు సాగునీరు

- డిజిటల్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, సెప్టెంబర్, 5, నేటి శుభోదయ :** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, గత ప్రభుత్వాల హయాంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో అర్హులైన అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అర్హత ఆధారంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. గత పాలనలో జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంపై ఎమ్మెల్యే కీలకంగా స్పందించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో విఫలమైందని, ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేశారని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే కేశంపేట ప్రాంత రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ అధ్యక్షుడు గూడ వీరేశం, మండల యూత్ అధ్యక్షుడు పిప్పల శ్రీనాథ్, సర్పంచులు పల్లె ఆనంద్‌కుమార్, సురేష్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, అఖిల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగేశ్వర్ తదితర నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ సమాచారానికి కార్యాలయానికి రావాలా?

- ప్రజలు అడిగిన సమాచారానికి ఇదే సమాధానమా?



**వరంగల్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగులకు అందించే ఇంటి అద్దె భత్యం తదితర అంశాలపై వివరాలు కోరిన దరఖాస్తుదారుడికి కార్యాలయానికి వచ్చి సమాచారం తీసుకోవాలని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చిన ఘటన ధర్మసాగర్ మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన పథకం, కల్యాణలక్ష్మి పథకం, ఉద్యోగులకు అందించే ఇంటి అద్దె భత్యానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కోరుతూ దరఖాస్తుదారు పౌర సమాచార అధికారికి మూడు వేర్వేరు దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. అయితే కోరిన సమాచారాన్ని రాతపూర్వకంగా అందించకుండా, కార్యాలయానికి వచ్చి అవసరమైన సమాచారాన్ని తీసుకోవాలని సమాచార అధికారి సమాధానం ఇచ్చినట్లు దరఖాస్తుదారు పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని పొందే హక్కును కల్పించడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగుల భత్యాలపై సమాచారం కోరినప్పుడు నిబంధనల ప్రకారం స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.కార్యాలయానికి వచ్చి సమాచారం తీసుకోవాలని సూచించడం ఆర్టీఐ దరఖాస్తు విధానానికి ఎంతవరకు అనుగుణమనే అంశంపై చర్చ జరుగుతోంది. దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో, స్పష్టంగా అందించి సమాచార హక్కు చట్టం ఉద్దేశాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.


ఆర్.సి.నం. B/ RTI /910/2026
తేది: 05/08/2026.
::మెమో::
18.07.2026.
Public Information Officer
O/o. TAHSILDAR
DHARMASAGAR
9948175266

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు : కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ–2026 (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలనను వేగవంతం చేయాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శనివారం అంతాయిపల్లి, ఉప్పరపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి ఎస్ఐఆర్–2026 ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీసుల జారీ, ఓటర్ల నుంచి ధ్రువపత్రాల స్వీకరణ, వాటి పరిశీలన తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో మ్యాపింగ్ జరగని ఓటర్లు, ఓటరు కార్డులోని వివరాల్లో వ్యత్యాసాలు (అనామలీస్) ఉన్న కేటగిరీలకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను త్వరితగతిన పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ధ్రువపత్రాల ధ్రువీకరణ అనంతరం సంబంధిత పత్రాలను వెంటనే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఓటర్లు తమ వివరాలను సకాలంలో సమర్పించేలా రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్–2026 ప్రక్రియ పారదర్శకంగా, సమ

రవంతంగా పూర్తయ్యేలా అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.అదేవిధంగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి ఫారం–6, చిరునామా మార్పు కోసం ఫారం–7, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లకు సంబంధించిన మార్పుల కోసం ఫారం–8 అందించి, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకటరెడ్డి, ఏఈఆర్ఓ మధుసూదన్‌రెడ్డి, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువే

- ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసంతో పాటు విలువలతో కూడిన విద్య అందించాలి: కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్-మల్కాజిగిరి, సెప్టెంబర్ 5 , నేటి శుభోదయ :** విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్మరించుకుంటూ జిల్లా ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి వినోద్‌కుమార, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ మను చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న ప్రతి ఒక్కరి విజయ ప్రస్థానంలో పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. విద్యార్థుల కోణంలో ఆలోచించి, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, నిరంతర అభ్యాసం, విషయ పరిజ్ఞానంపై ఆసక్తి, జిజ్ఞాసను పెంపొందించేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు.పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తే.. దాని వినియోగాన్ని నేర్పేది గురువే అని కలెక్టర్ అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆచరణాత్మక జ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల్లోని లోపాలను సరిదిద్దడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికితీయాలన్నారు.విద్యార్థి విజయం సాధించినప్పుడు అభినందించి ప్రోత్సహించే గురువు.. అదే విద్యార్థి వైఫల్యం చెందినప్పుడు ధైర్యం నింపి, తిరిగి ప్రయత్నించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థులతో కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు దినపత్రికలు చదివించేలా చూడాలని అన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో సామాజిక అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్తులో పోటీ పరీక్షలకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.పాఠశాల నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా జీవితాంతం మన వెంట నిలిచిపోయేదే నిజమైన విద్య అని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత జీవితంలో, సమాజంలో ఆచరణలో పెట్టగలిగినప్పుడే ఉపాధ్యాయుల బాధ్యత సంపూర్ణంగా నెరవేరినట్లవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆధునిక విద్యపై దృష్టిమారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను ఆకళింపు చేసుకుని, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందిస్తూ జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. దేశానికి అవసరమైన భావితరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారంఅనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. పూల మొక్కలను అందించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బండి రామకృష్ణ గౌడ్ రేణుక దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం..

- పాల్గొన్నముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి..



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 2 , నేటి శుభోదయ :** శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో గల ఎం.ఎ నగర్ 'అక్షిత ' న్యూస్ రిపోర్టర్ బండి రామకృష్ణ గౌడ్ రేణుక దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం మియాపూర్ డివిజన్ కృషి నగర్ కాలనీలో గల లోటస్ ఆస్పైర్ అపార్ట్మెంట్లో ఘనంగా నిర్వహించినారు.వారి ఆహ్వానం మేరకు ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తూ , శుభాకాంక్షలు తెలిపి వారు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగింది.తదనంతరం వారు ఏర్పాటుచేసిన విందును స్వీకరించడం జరిగింది .ఈ నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముద్దనుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్ , అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ ప్రభు అడపా అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, ఎన్. చంద్రశేఖర్,ఆమన్ శర్మ, పింటూ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ సేవలు మరువలేనివి : బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** యేసయ్య సేవ లో నమ్మకమైన పరిచర్య చేసిన వ్యక్తిగా రాజేంద్రనగర్ మన్నా చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ కు పేరుందని పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ భూ స్థాపన కార్యక్రమం శనివారం రాజేంద్రనగర్ సమాధుల తోట లో జరిగింది. అంతకు ముందు రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో మన్నా మినిస్ట్రీస్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ సీహెచ్ భాస్కర్ రావు, విజయనగరానికి చెందిన రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం అధ్యక్షతన జరిగిన ప్రార్థన సమావేశాలలో మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బిషప్ రేచల్ జ్యోతి కామానపల్లి, భీమవరానికి చెందిన బిషప్ సామ్యూల్ ఫిన్ని పచ్చిగల్ల, మన్నా మినిస్ట్రీస్ కు చెందిన బిషప్ ఏం ఎలీషా రాజు (ఏలూరు), బిషప్ పిల్లి పీటర్ (విశాఖపట్నం) లు మాట్లాడుతూ, 35 సంవత్సరాల పాటు యేసయ్య సేవ ను నమ్మకంగా చేసిన వ్యక్తి రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు. వాక్యానుసారంగా జీవించడం, తప్పును తప్పుగా ఖండించడం, ఏ విషయానైనా ముక్కుసూటిగా చెప్పె స్వభావం ఉన్న వ్యక్తి రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు. రాజేంద్రనగర్ లో అధ్భుతమైన దేవుని సేవను జరిగించారని గుర్తు చేసుకున్నారు. జాన్మోజెస్ సతీమణి సిస్టర్ సీహెచ్ ప్రభావతి, కుమారులు జాన్ సామ్యూల్, జాన్ సుందర్ పాల్ లను పరమార్శించి వారికి ధైర్యం చెప్పారు. దేవుడు వారికి తోడుగా ఉండాలని ప్రార్ధనలు చేశారు. ఈ సమావేశంలో ట్విన్ సిటీస్ పాస్టర్స్ ఫెలోషిప్, పెంతుకోస్తల్ పాస్టర్స్ ఫెలోషిప్, ప్రేయర్ పార్టనర్స్ నెట్వర్క్ ఇండియా, మన్నా, రాక్ చర్చి మినిస్ట్రీస్ ప్రతినిధులు రెవరెండ్ పి విజయ దీవన్, రెవరెండ్ డాక్టర్ మోహన్ బాబు, రెవరెండ్ ప్రసాద్ చౌదరి, రెవరెండ్ టీఎం కుమార్, రెవరెండ్ జోయల్ గుమ్మడి, రెవరెండ్, కిరణ్ పాల్, రెవరెండ్ డాక్టర్ నిరీక్షణ కుమార్, రెవరెండ్ డాక్టర్ కేవీ పాల్, రెవరెండ్ థెరెస్సా పాల్, రెవరెండ్ థామస్ కురియన్, రెవరెండ్ పీఎస్ డేవిడ్, రెవరెండ్ సంజీవ, రెవరెండ్ డాక్టర్ స్టీవెన్ సతీష్ పాల్, రెవరెండ్ డాక్టర్ జీఎస్ విజయ భూషణం, రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం (విజయనగరం),, రెవరెండ్ జోషి కుమార్ (గంటి), రెవరెండ్ సుందర్ పాల్, రెవరెండ్ కె నతానియల్, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ కరుణ్, లతో పాటు వందలాది మంది దైవ సేవకులు పాల్గొన్నారు.

# రెండు గ్యాంగ్‌ల మధ్య గొడవలో యువకుడు బలి

- మత్తులో కత్తితో దాడి.. 24 ఏళ్ల యువకుడి మృతి
- నిందితులకు కఠిన శిక్ష పడాలని కుటుంబ సభ్యుల వేడుకోలు



**హన్మకొండ, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** రెండు గ్యాంగ్‌ల మధ్య ఏర్పడిన విభేదాలు చివరకు ఓ యువకుడి ప్రాణాలను బలిగొన్న ఘటన మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మా పూర్‌లో కలకలం రేపింది. మేకల గౌతం (24)పై ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి మృతి చెంది నట్లు పోలీసులు తెలి పారు. పోలీసుల వివరాల ప్రకారం.. పవన్, జానకి రామ్ అనే వ్యక్తులు కలిసి ముఠాగా ఏర్పడి నిర్మాను ష్య ప్రాంతాల్లో తిరిగే విద్యా ర్థులు, యువతను బెదిరిం చి వీడియోలు చిత్రీకరించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో గ్యాంగ్‌లోని గిరిధర్‌కు పవన్, జానకిరామ్‌తో మనస్పర్థలు ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. గిరిధర్‌కు మద్దతుగా ఉన్న అతని బాబాయి మేకల గౌతంను రాత్రి సమయం లో ఇంటి నుంచి బయటకు పిలిపించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ ఘర్షణ చోటుచేసుకోగా పవన్, జానకిరామ్ కలిసి గౌతంపై కత్తితో దాడి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. పొట్ట, ఛాతీపై తీవ్ర గాయాలు కావడంతో గౌతం మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో గౌతం కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. నిందితులు మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై ఈ దారుణానికి పాల్పడ్డా రని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేలా నింది తులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులను వేడుకున్నా రు.ఘటనపై మామునూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు గ్యాంగ్‌ల మధ్య విభే దాలు, ఘటనకు దారితీసి న పరిస్థితులు, నిందితుల పై ఉన్న ఆరోపణలపై పోలీ సులు పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620